# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

23.8.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 74 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

### దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా

### బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి



అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు.

04

## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత



కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి(83) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

03



## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

.. వివరాలు 2లో



## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

.. వివరాలు 2లో





### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

# ఎనర్జీ పాలసీ

సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తాం

### యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులు 320మందికి ఉద్యోగ పత్రాలు

### తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ

### ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఆగస్ట్ 22:** సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్‌లో 320మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు.

మిగతా 2 లో



## కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురు

- పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించి ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా





మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది.

02



## సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

వరుసగా రెండోసారి ఎన్నిక

03



## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- కేంద్రం నుంచి సరఫరాలో కొంత ఆలస్యం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

03

## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది

కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక

02

## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన అగంతకుడు

వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది



.. వివరాలు 4లో

## బీజేపీ అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

బీజేపీ అంటే ఎందుకంత భయం

ప్రభుత్వంపై బండి విమర్శ



.. వివరాలు 3లో

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

## బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ

## కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్ట్ 22 :** తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

## 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్,ఆగస్ట్22 :** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి



రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ పక్రియ కొనసాగుతోంది.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

## దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

## బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ



**హైదరాబాద్,ఆగస్ట్ 22:** నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సూర్యాపేటలో సుపారీ గ్యాంగ్ కలకలం

## మర్డర్ నుంచి తప్పించుకున్న ముగ్గురు

**సూర్యాపేట, ఆగస్ట్ 22:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో మరోసారి సుపారీ మర్డర్ యత్నం బయటపడడంతో స్థానికంగా కలకలం చెలరేగింది. సమాచారం ప్రకారం, ఓ బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిని లక్ష్యంగా చేసుకుని ఒక సుపారీ గ్యాంగ్ కారులో వెంబడించింది. అప్రమత్తమైన వారు వెంటనే బైక్ దిగి సమీపంలోని వైన్స్‌లోకి పరుగెత్తడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వైన్స్‌లో ఉన్న స్థానికులు గ్యాంగ్‌పై దాడికి దిగగా, పరిస్థితి చేజారిపోతుందనుకున్న వారు తాము వచ్చిన కారులో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సంఘటనతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇక, ఇదే ప్రాంతంలో రెండు నెలల క్రితం కూడా ఇలాంటి సుపారీ మర్డర్ యత్నం జరిగినట్లు- స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పటి నుంచి పెద్దగా శాంతించని ఈ పరిణామాలు మళ్లీ చోటు-చేసుకోవడంతో ఇక్కడ సుపారీ గ్యాంగ్‌ల దాడులు పెరుగుతున్నాయా?' అనే సందేహం కలుగుతోంది. వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం వల్ల సూర్యాపేటలో భయాందోళనలు మరింత పెరిగాయి.





# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

మొదటి పేజీ తరువాయి

ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తాం

దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా తెలంగాణ ఉందని, జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తామని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే కరెంట్.. కరెంటు అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అబద్ధపు ప్రచారం చేశారని మండిపడ్డారు. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామని అన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ థర్మల్ ప్రాజెక్ట్‌లో తాతల కాలం నుంచి వచ్చిన భూమిని త్యాగం చేసిన వారు ఉన్నారని, వారి త్యాగాన్ని వెలకట్టలేమని కొనియడారు. ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మేము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఉద్యోగాలు ఇచ్చి,నియామక పత్రాలు ఇస్తామంటే మేము ఏమైనా అడ్డుకున్నామా? అని ప్రశ్నించారు. మీరు ఇవ్వలేదు కాబట్టి.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చుకుంటున్నామని అన్నారు. దాదాపు 335 రైతు కుటుంబాలకు ఇవాళ నియామక పత్రాలు ఇచ్చినట్లు వెల్లడించారు.

# ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల హల్‌చల్

## రూ.2.5 కోట్లు దోచుకున్న ముఠా ● ఓ మహిళ సహా ఇద్దరి అరెస్ట్

**న్యూఢిల్లీ,ఆగస్ట్22 :** దేశ రాజధాని ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల చేతివాటం కలకలం సృష్టించింది. సీబీఐ అధికారులుగా నటిస్తూ ఒక ముఠా ఏకంగా రూ.2.5 కోట్లు దోచుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా కేసుతో సంబంధం ఉన్న ఒక మహిళతో సహా ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.కోటికి పైగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఈ ఘటన తూర్పు ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో వెలుగుచూసింది. ఘజియాబాద్లోని




ఇందిరాపురం సమీపంలో నివస్తున్న వ్యాపారస్థుడు మనైత్‌ను పలువురు నకిలీ సీబీఐ అధికారులు టార్గెట్ చేసి అతని కార్యాలయంలో నుంచి దాదాపు రూ.2.5 కోట్ల దోచుకెళ్లారు. ఆగస్టు 19న మనైత్ తన స్నేహితుడు రవిశంకర్‌ను తన ఆఫీస్ నుంచి రూ.1.10 కోట్లు- తన ఇంటికి తీసుకురావాలని చెప్పాడు. దీంతో రవిశంకర్ నగదు బ్యాగుతో బయటకు రాగానే, నలుగురు వ్యక్తులు రెండు కార్లలో వచ్చారు. వారిలో ఒక మహిళ కూడా ఉంది. వచ్చిన వాళ్లు తమను తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసుకొని రవిశంకర్‌పై దాడి చేసి, డబ్బు బ్యాగును లాక్కున్నారు. తర్వాత ఆయను బలవంతంగా ఆఫీసు లోపలికి తీసుకెళ్లి, అక్కడ ఉన్న మన్రోత్ ఉద్యోగి దీపక్ మహేశ్వరిని కొట్టారు. అనంతరం వారు ఆఫీసులో ఉంచిన మిగిలిన నగదును కూడా తమతో తీసుకెళ్లారు. ఈక్రమంలో ముఠా సభ్యులు వారిద్దరిని కూడా వారితో బందీలుగా తీసుకెళ్లారు. అనంతరం చింతామణి అండర్పాస్ దగ్గర రవిశంకర్‌ను, నిగంబోధ్ ఘాట్ దగ్గర మహేశ్వరిని వదిలి వెళ్లారు. విషయం తెలుసుకొని మనైత్ వివేక్ విహార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. డీసీపీ ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. సంఘటన స్థలం, చుట్టు-పక్కల ప్రాంతంలోని సీసీటీ-వీ ఫుటేజ్‌లను పరిశీలించగా, నిందితులు వాడిన వాహనాలు ఢిల్లీలోని సాకేత్లో ఉన్న ఒక ఎన్జీఓ పేరుతో అద్దెకు తీసుకున్నట్లు- తేలిందన్నారు. ఈక్రమంలో ఫరీదాబాద్ నుంచి ఇద్దరు అనుమానితులను అరెస్టు చేశామన్నారు. వారిలో ఒకరు అస్సాంకు చెందిన పపోరి బారువా (31) అనే మహిళ కాగా, మరోకరు తుగ్లకాబాద్‌కు చెందిన దీపక్(32)గా గుర్తించినట్లు తెలిపారు. ఈ మహిళ ఒక ఎన్జీఓకు కార్యదర్శిగా పని చేస్తుందని, నిందితుల నుంచి రూ.1.08 కోట్లు- స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. మిగిలిన వారిని కూడా గుర్తించామని, అతి త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు.

# లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

## పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

## ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది

## కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక

**హైదరాబాద్,ఆగస్ట్22 :** పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురు



## పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ

## అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం

## హైకోర్టుకు వివరించి ప్రభుత్వం

## విచారణ నాలుగు వారాలకు వాయిదా

హైదరాబాద్, ఆగస్ట్ 22: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
23 ఆగస్టు 2025
కరీంనగర్


# బీజేపీ అధ్యక్షుడి రామ్ అరెస్ట్ దుర్మార్గం

## బీజేపీ అంటే ఎందుకంత భయం

## ప్రభుత్వంపై బండి విమర్శ



**హైదరాబాద్,ఆగస్ట్22 :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోం దని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీనాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు. జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్ట్

**మొయినాబాద్, ఆగస్టు 22:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి.. స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని రాష్ట్ర సచివాలయం ముట్టడికి బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో చేవెళ్లలో ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమాన్ని ముగించుకొని నగరానికి వెళ్తుండగా.. మార్గమధ్యంలోని హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై మొయినాబాద్ పోలీసులు మండల పరిధిలో అరెస్టు చేశారు.





## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

### కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు

### కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం

### మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

**సిద్దిపేట, ఆగస్ట్ 22 :** ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ప్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## చిమ్మ చీకట్లో విశ్వనగరం

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఆగస్ట్22:** విద్యుత్ సరఫరా గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఎ÷-లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్ట్‌లకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

## సీపీఐ కార్యదర్శిగా కూనంనేని

### వరుసగా రెండోసారి ఎన్నిక

**హైదరాబాద్,ఆగస్ట్22:** సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఎన్నికయ్యారు. గాజులరామారంలో జరిగిన సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆయన పేరును పార్టీ సీనియర్ నేత పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించగా.. మరో నేత శంకర్ బలపరిచారు. కూనంనేని వరుసగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు- ఆయన పదవిలో కొనసాగనున్నారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన సాంబశివరావు పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగానూ పనిచేశారు. 1984లో కొత్తగూడెం పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కొత్తగూడెం మండల పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మండలాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ- చేసి ఓటమిపాలయ్యారు. 2009లో కొత్తగూడెం నుంచి పోటీ- చేసి.. అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి ఖమ్మం జిల్లాలో 450 కి.మీ. పాదయాత్ర నిర్వహించారు. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు.



## కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

### ముందస్తు ప్రణాళకతో గ్రామాల్లోకి సరఫరా

### అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

### ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్,ఆగస్ట్22:** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు-, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు.పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 22:** కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచిగా.. పాలమూరు నుంచి జాతీయ స్థాయి కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతోపాటు అనారోగ్యానికి గురవడంతో ఆయన కొన్నాళ్లు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు అమిత్ షా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు సంతాపం ప్రకటించారు.

### చికిత్స పొందుతూ..

అనారోగ్యానికి గురయిన సురవరం సుధాకర్ రెడ్డి అస్వస్థతతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూనే శుక్రవారం రాత్రి కన్నుమూశారు. నాటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన ఆయన 1998, 2004 లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిజం లోకానికి తీరని లోటు.

### కేసీఆర్‌తో ఎంతో అనుబంధం

సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణంపై బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. 'పీడిత వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితమంతా కృషి చేసిన తెలంగాణ మట్టి బిడ్డ సురవరం. కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగామి పాత్ర పోషించి, మార్క్సిస్టు ప్రజా నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు' అని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. శోకసంతప్తులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ హృదయపూర్వక సానుభూతి తెలిపారు.

## కేసీఆర్‌కు స్వల్ప అనారోగ్యం?



**హైదరాబాద్, ఆగస్టు 22:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌స్వల్ప అనారోగ్యానికి గురైనట్లు విశ్వసనీయ సమాచారం. హరీశ్రావుతో పాటు పలువురు ముఖ్య నేతలు ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు వెళ్లి, ఆయనను పరామర్శించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆ అంశంపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. గత నెలలో కేసీఆర్ అనారోగ్యంతో యశోద ఆస్పత్రిలో కొన్నిరోజులు చికిత్స పొందిన విషయం తెలిసిందే.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

- భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన అగంతకుడు
- వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 22:** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల స మావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాల రీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్ సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

## సంపాదకీయం



# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు!

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచిది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచిపోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోసోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**




**పాట్నా, ఆగస్ట్ 22:** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్ధించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వం- ుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ఎలా ? ● అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**

**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది ● హోంమంత్రి అమిత్ షా**



**తిరువనంతపురం, ఆగస్ట్ 22:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు.

# వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

**బబహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం**

**నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 22:** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు- చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది. దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వి అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం






ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం, భారత్-పాక్ మధ్య ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసియా కప్‌లో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ Aలో భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ Bలో ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ చైనా ఉన్నాయి. ఈ రెండు గ్రూపుల నుంచి 2-2 జట్లు సూపర్ 4కి చేరుకుంటాయి. గ్రూప్ A నుంచి భారత్, పాకిస్తాన్ అర్హత సాధిస్తే, సూపర్-4లో మరోసారి రెండు జట్ల మధ్య పోటీని చూడవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య ఈ మ్యాచ్ దుబాయ్ లేదా అబుదాబిలో ఆడవచ్చు, ఇది భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. సూపర్-4లో మెరుగైన ప్రదర్శన తర్వాత, ఫైనల్‌కు భారత్, పాకిస్తాన్ జట్లు అర్హత సాధిస్తే, ఆసియా కప్ 2025లోనే ఈ రెండు జట్ల మధ్య మూడోసారి పోటీని చూడవచ్చు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ ఫైనల్ మ్యాచ్ కూడా సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**ఆసియా కప్ కోసం భారత జట్టు**


సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివం దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా మరియు రింకు సింగ్.

**ఆసియా కప్ కోసం పాకిస్తాన్ జట్టు**

సల్మాన్ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం, సాహిబ్‌జాదా ఫర్హాన్, సామ్ అయాబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది మరియు సుఫియాన్ ముఖీమ్.

# పాక్‌తో ఆడితే తప్పేంటి?

## అభిమానులపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై ఆటగాళ్లను విమర్శిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో, ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో ఆడనుంది. గవాస్కర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆటగాళ్లను ఎందుకు విమర్శించాలి లేదా వ్యాఖ్యలు చేయాలి? ఆటగాళ్లు బీసీసీఐతో ఒప్పందం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారు. అన్నీ వారి చేతిలోనే ఉన్నాయి," అని అన్నారు. ఆటగాళ్లు ఈ విషయంలో నిస్సహాయంగా ఉన్నారని, వారు ఆసియా కప్ కోసం ఎంపికైనందున, ప్రభుత్వం ఆడమని చెబితే ఆడతారని, లేకపోతే బీసీసీఐ సూచనల మేరకు వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లపై ఇటీవల జరిగిన భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాల తీవ్రత వల్ల వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో, గవాస్కర్ ఆటగాళ్లను రక్షిస్తూ, వారు కేవలం బీసీసీఐ, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తారని, వారిపై విమర్శలు సరికాదని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి, భారత్ మరియు పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉండగా.. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్ జట్లు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. గ్రూప్ దశ అనంతరం రెండు గ్రూపుల్లోనూ టాప్ 2లో నిలిచిన నాలుగు జట్లు సూపర్ 4కు చేరుకుంటాయి. ఇక సూపర్ 4లో ప్రతి జట్టు కూడా మిగిలిన 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న జరుగుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య హ్యాట్రిక్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో ఒక మ్యాచ్ జరగనుంది. సూపర్ 4కు భారత్, పాకిస్తాన్ క్వాలిఫై అయితే అక్కడ మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్స్ కు చేరితే.. మరోసారి టైటిల్ పోరు మ్యాచ్‌లోనూ భారత్,పాక్ సమరం జరిగే అవకాశం ఉంటుంది.

# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు




## జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది

## భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్



టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది. నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం. జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలనుకుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. 2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు. ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.

# సొంతగడ్డపై ఆస్ట్రేలియాకు ఘోర పరాభావం

## మూడు వన్డేల సిరీస్ 2-0తో కోల్పోయిన ఆసీస్

## 84 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం

సొంతగడ్డపై ఆస్ట్రేలియా జట్టుకు ఘోర పరాభావం ఎదురైంది. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆసీస్ కోల్పోయింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా 84 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో మాథ్యూ బ్రీట్జ్కే, ట్రిస్టన్ స్టబ్స్ రాణించగా.. బౌలింగ్‌లో లుంగి ఎంగిడి ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్కే(78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హాజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకే ఆలౌటైంది. జోష్ ఇంగ్లిస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(5/42) ఐదు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/23), సేనరన్ ముత్తుసామీ(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలోనూ ఆసీస్ 84 పరుగులతో చిత్తయ్యింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా బ్యాటర్లు విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం జరగనుంది.



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

### వెంకటేశ్ వాయిస్‌తో విడుదల

మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ  చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.





## సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబంధించిన అప్డేట్ బయటకు వస్తుంది. సమంత తెలుగు సినిమాలు చేయకపోవడంతో ఆమె తెలుగు ఫ్యాన్స్ కాస్త అప్సెట్ లో ఉన్నా కూడా అమ్మడు బాలీవుడ్ లో చేస్తున్న సినిమాల పట్ల సంతృప్తిగా ఉన్నారు..

## అనుష్క.. భలే ఛాన్సులే



తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే 'బాహుబలి' తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి 'ఘాటి' అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో రావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. 'మిరాయ్' లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న 'మిరాయ్' వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం 'మాస్ జాతర' కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్-2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. 'ఘాటి' వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉంటుంది. ఇంత అనుకూల వాతావరణం 'ఘాటి'కి బాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ట్రైలర్ చూస్తే 'ఘాటి' బలమైన కంటెంట్ ఉన్న సినిమాలాగే కనిపిస్తోంది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు, అనుష్క స్టార్ పవర్ తోడైతే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేయడానికి అవకాశముంది. మరి ఈ గోల్డెన్ ఛాన్సను 'ఘాటి' ఎంతమేర ఉపయోగించుకుంటుందో చూడాలి.

## సరదాగా సాగిన.. పరదా మూవీ

చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు- హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.  పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు- రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు- వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ-... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. లింగ సమానత్వం అంశాన్ని ఓ కొత్త కోణంలో ఆవిష్కరించిదీ చిత్రం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్నీ ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం. సన్నివేశాలన్నీ ఒక  విహారయాత్ర డాక్యుమెంటేషన్‌లా అనిపిస్తుంది తప్ప, కథ కథనాలు ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించవు. ముగింపుతోపాటు- పతాక సన్నివేశాలు ఆకట్టు-కుంటాయి. సుబ్బు పాత్రలో ఒదిగిపోయింది అనుపమ పరమేశ్వరన్. ప్రతి సినిమాలోనూ తన కళ్లతోనే భావాలు పలికించే ఆమె ఈ సినిమాలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటుంది.




Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
23 ఆగస్టు 2025




# కోరుట్లలో బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

- ‘ఇదేం సర్కారు’ అంటూ మండిపడ్డ ‘మాడవేణి’

**నేటి సాక్షి కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముందస్తుగా బీజేపీ నేతలు, కార్యకర్తలను కోరుట్ల పట్టణ పోలీస్ శాఖ అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు పోలీసులు తెలిపారు. అనంతరం అరెస్టయిన వారిని విడిచిపెట్టారు.

**ముందస్తు అరెస్టయిన నేతలు**

కోరుట్ల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ‘మాజీ’ కౌన్సిలర్ మాడవేణి నరేష్,బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, సోరూపాక రమేష్, ఎర్ర రాజేందర్, ఇట్యాల నవీన్, సడిగే మహేష్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

**సర్కారుపై బీజేపీ నేతల విమర్శలు**

ఈ సందర్భంగా ‘మాజీ’ ఫ్లోర్ లీడర్ నరేష్ మాట్లాడుతూ.‘భారతీయ జనతా పార్టీ దేశం కోసం, ధర్మం కోసం ఎల్లప్పుడూ సేవ చేస్తుంది. హిందూ ఐక్యతతోనే దేశాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టగలం. అయితే కాంగ్రెస్ లౌకికవాదులు విభజించి పాలించే కుట్రలు చేస్తున్నాయి.



ఈ దేశాన్ని నాశనం చేసే ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతార’ని తీవ్రంగా విమర్శించారు.దేశ రక్షణలో బీజేపీనే ముందంటూ పిలుపునిచ్చారు.ఒకే భారత దేశం, ఒకే హిందూ దేశం అని ఐక్యంగా ముందుకు సాగుదాం. భారత్ మాతాకీ జై నినాదాలతో ఈ దేశాన్ని రక్షించేది, అభివృద్ధి పథంలో నడిపించేది కేవలం బీజేపీ మాత్రమేనని నేతలు పిలుపునిచ్చారు.

# పల్లెల్లో ‘పనుల జాతర’ షురూ.!

## కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో వసతుల అభివృద్ధి



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి.. సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. పల్లెల్లో ‘పనుల జాతర’ కార్యక్రమం కింద విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న వంటగది భవనానికి ఆయన శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్కూల్‌లో వసతులు, విద్య బోధన, భోజన సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలసి అల్పాహారం చేసి వారి అభిప్రా యాలను తెలుసు కున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంఈఓ గాయత్రి, ఎంపీవో రవి బాబు, డీఈ మిలింద్, ఏఈ రాజ మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు రజిత శేఖర్, బొడ్డు దామోదర్, ప్రిన్సిపాల్ సరిత దేవి, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరికల్ లో వ్యాపారస్తుల నిరసన

**నేటి సాక్షి ,నారాయణపేట ,ఆగస్టు 22 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో వ్యాపారస్తుల ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో వ్యాపారస్తుల ఆధ్వర్యంలో దుకాణాలు మూసివేసి స్వచ్ఛందంగా వ్యాపారస్తులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండల వ్యాపార సంఘం అధ్యక్షులు ఆనంద్ కుమార్, ముకుంద రెడ్డి లో మాట్లాడుతూ మార్వాడి లా ఆధ్వర్యంలో వస్తువులను డూప్లికేట్ వ్యాపారం చేస్తున్నారని ప్రజలు తీవ్ర నష్టపోతున్నారని వారు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్వాడి గో బ్యాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా దుకాణాలు మూసివేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు మార్వాడి వద్ద కొనుగోలు చేయకూడదన్నారు. డూప్లికేట్ వస్తువులను అమ్ముతున్నారని వారు ఆరోపించారు ప్రజలు జాగ్రత్తగా గమనించాలని వారు సూచన సలహాలని ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యాపార సంఘం ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, కోశాధికారి సత్యపాల్, ప్రధాన కార్యదర్శి రహిమాన్, సంఘం సభ్యులు అశోక్ రెడ్డి, రమేష్ శెట్టి, ఖదీర్, భాష, లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు,



రాజేశ్వర్ రెడ్డి, సంజీవరెడ్డి, కురుమూర్తి, శ్రీనివాసులు, సుధాకర్, బుచ్చప్ప, అబ్దుల్లా, సురేష్, ఫక్రుద్దీన్, ఉస్మాన్, తదితరులు వ్యాపారస్తులు హాజరయ్యారు.

# హంద్రీ-నీవా జిలాలతో కుప్పం సస్యశ్యామలం

- అపర భగీరథుడు ఏపీ సీఎం చంద్రబాబు
- 30న కుప్పంలో కృష్ణా జలాలకు హారతినివ్వనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు (ఢిల్లీ) :** రాయలసీమ ప్రాంతంలోని ప్రతి ఆయికట్టుకు నీరందించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి.., అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యంగా .. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపర భగీరథుడిలా అహర్నిశలు శ్రమిస్తున్నారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. కుప్పం నియోజకవర్గాన్ని హంద్రీ-నీవా జిలాలతో సస్యశ్యామలం చేయడమే తన సంకల్పంగా భావించి, ముందుకు సాగుతుండడం ఏపీ సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరై.., దేశరాజధాని ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఈ నెల 30న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు కుప్పంలో కృష్ణా జలాలకు హారతి పట్టనున్న నేపథ్యంలో...., సీఎం చంద్రబాబు కృషిని.., పాలనా దక్షతను శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు చేరుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఆయన నిత్య శ్రామికుడనీ.., ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప పరిపాలనాదక్షుడంటూ ప్రశంసించారు. అంతే కాకుండా ఇటు అధికారులు..,అటు కూటమి నాయకులు, కార్యకర్తలకు సీఎం స్ఫూర్తిగా నిలవడం అభినంద నీయమన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఆగిపోయిన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరుగులు తీయించిందన్నారు. సీఎం చంద్రబాబు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ.., నిర్ణీత గడువులోగా హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను పూర్తి చేశారని తెలిపారు. 530 కోట్ల వ్యయంతో 265 కిలోమీటర్ల కాల్వ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేసి, కృష్ణా జలాలు కుప్పానికి చేరుకునేందుకు శ్రమించిన అధికారులను ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు.

# వినాయకుడిని తీసుకెళ్తుండగా అపశ్రుతి



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల నుండి మల్యాలకు తీసుకెళ్తున్న భారి గణనాథుడి విగ్రహానికి గురువారం రాత్రి చల్ గల్’ గ్రామ శివారులో అపశ్రుతి చోటు చేసుకుంది. మల్యాలలోని హనుమాన్ వాడ యూత్ సభ్యులు విగ్రహాన్ని మండపానికి ట్రాక్టర్ పై తీసుకెళుతున్నారు.మరో గంటలో గమ్యం చేరే క్రమంలో వాహనంపై ఒరిగి సగానికి విరిగి పడిపోయిందని స్థానికులు తెలిపారు. అందరూ సురక్షితంగా బయటపడడంతో అంతా హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.మరో 5 రోజుల్లో వినాయక చవితి ఉండడంతో జిల్లంతటా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

# 1300 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసాం

## మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ రహిమాన్



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 22 :** పేట జిల్లాలోని మరికల్ మండలానికి 1300 మెట్రిక్ టన్నుల రైతులకు సరఫరా చేయడం జరిగిందని మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ రహిమాన్ తెలిపారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మరికల్ మండలంలోని పలు గ్రామాల రైతులు నానో సంబంధించిన ఎరువులనే వాడాలని ఆయన వివరించారు. ఈ ఎరువులు వాడడం వల్ల రైతుకు ఖర్చు తక్కువవుతుంది అన్నారు. ఇట్టి ఎరువులను మరికల్ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియాను వ్యవసాయ శాఖ ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ముగిసిన పోచమ్మ బోనాలు




**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 22 :** బోనాల అంటే ఒక్కరోజు పండుగ కాదు. నెల రోజులు నిర్వహించే సాంప్రదాయ సంబరం. అట్టహాసంగా అమ్మవారిని పూజించే క్రతువు. పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి ధూమ్ ధామ్ గా జరిపే వేడుక. ప్రకృతి వైపరీత్యాలు,వ్యాధులు, అనుకోని విపత్తుల నుండి రక్షించమని గ్రామ దేవతలకు మొక్కుకొని బోనం సమర్పించడం ఆచారం. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటే ఉత్సవాలివి. నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామస్తులు నెల రోజులుగా పోచమ్మ బోనాలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం బోనాలు సమర్పించే చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనం ఎత్తుకొని గ్రామ ఆడపడుచులు అంతా కొత్త బట్టలు ధరించి పిల్లాపాపలతో డప్పు,చప్పులతో కోళ్లు, గొర్రెలను వెంటబెట్టుకొని ఊరేగిస్తూ. అమ్మవారి గుడి చుట్టూ తిరుగుతూ అమ్మకు నైవేద్యం, వస్త్రాలు సమర్పించి. జ్వరాలు, రోగాలు రాకుండా పంటలు మంచిగా పండాలని నైవేద్యం, కోళ్లను,గొర్రెలను సమర్పించి నువ్వే రక్షించాలి తల్లి అంటూ గుడికి వెళ్ళిన భక్తులంతా వేడుకుంటూ అమ్మవారిని కొలిచారు. బోనాల ఉత్సవాలు విజయవంత కావడానికి కృషి చేసిన గుడిని రంగులతో అలంకరించినా చాకలి, వడ్ల, కమ్మరి కులస్తులకు గ్రామ పెద్దలకు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు,కార్యదర్శి,సిబ్బందికి, మండల కార్యాలయం సిబ్బందికి, విద్యుత్ అధికారులకు, ఉత్సవాలకు సహకరించిన గ్రామస్తులకు భక్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి హుజూరాబాద్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల,బిజిగిరి షరీఫ్ గ్రామాల పరిధిలోని పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.తనుగుల పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు,బిజిగిరి షరీఫ్ గ్రామ తాజా,మాజీ సర్పంచ్ కటంగురి యుగంధర్ రెడ్డి లు పార్టీలో చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన 18 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి వెన్నెముకలాగా మారిందని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీలకు రెండు సార్లు కొనసాగింపు ఇచ్చినందుకు ప్రభుత్వానికి, హుజూరాబాద్ ఇంచార్జి గా ఉన్న ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని ఆ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆస్పత్రికి వెళ్లేదెలా?

## బురదమయంగా రోడ్డు




**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 22:** ఆరోగ్య కేంద్రం అంటేనే ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వస్తుంటారు. అయితే ఆస్పత్రికి వెళ్లేందుకు ప్రధాన ముఖద్వారం బురదమయంగా ఉండడంతో రోగులు ఆసుపత్రిలోకి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోకి వెళ్లాలంటే ప్రధాన ముఖద్వారం ముందు చిరుజల్లుకే బురదమయంగా మారుతుంది. రోగులు ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకునే లోపే ముఖదారం ముందే వున్న బురదలో నడిస్తే జారిపడే విధంగా ఎక్కువగా బురద ఉండటం వల్ల ఆస్పత్రిలోకి వెళ్లాలంటే గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రి ముందు ఆవరణ మొత్తం బురదమయంగా మారి దోమలు, ఈగలకు నిలయంగా ఉంది అంటూ గ్రామస్తులు వాపోతున్నారు. ఆస్పత్రి చుట్టూ పిచ్చి మొక్కలతో ఆవరించి ఉండటం వల్ల దోమలకు నిలయంగా మారిందంటూ, ఆస్పత్రిలో వైద్యం కోసం వెళ్లిన రోగులు సెలైన్ బాటిల్ ఎక్కించుకునే రెండు, మూడు గంటలు పట్టే సమయంలో దోమల బెడద ఎక్కువ ఉ ఒడడంతో లేని రోగాలను కొని తెచ్చుకునే విధంగా మారిందంటూ. జిల్లా, మండల అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలంటూ రోగులు, గ్రామస్తులు వాపోయారు.

# బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ప్రజాపిత బ్రహ్మా కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం (బ్రహ్మా కుమారీస్) పూర్వ సంచాలిక రాజయోగిని దాది ప్రకాశ్ మణి పుణ్యతిథి సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, రైల్వే వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పడాల నారాయణ గౌడ్, ముఖ్య అతిథులుగా %లా=దీవీ% కాలేజ్ కరెస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, తిరుమల్ గౌడ్ అతిథులుగా విచ్చేశారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, చిద్రాల భూమయ్య, %యాాణజ% విద్యార్థులు, ఇతర కళాశాలల విద్యార్థులు, పట్టణ యువకులు,ఇతరులు పాల్గొనీ రక్త దానం చేశారు.

# రాగింగ్‌కు గుడ్‌బై-స్నేహానికి వెల్కమ్

- **అపోలో యూనివర్శిటీలో యాంటీ-రాగింగ్‌పై వీధి నాటకం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, ఆగస్టు 22:** రాగింగ్‌కు గుడ్‌బై - స్నేహానికి వెల్కమ్ అంటూ అపోలో యూనివర్శిటీ విద్యార్థులు సమాజానికి బలమైన సందేశం ఇచ్చారు. యూనివర్శిటీ థియేటర్, డ్రామా క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన యాంటీ-రాగింగ్‌పై వీధి నాటికం విద్యార్థులను ఎంతగానో అలరించింది. నాటికలో విద్యార్థులు రాగింగ్ వల్ల కలిగే మానసిక, శారీరక, విద్యా పరమైన ప్రతికూల ఫలితాలను చక్కగా ప్రదర్శించారు. రాగింగ్ అనేది సరదా కాదని, అది ఒక తీవ్రమైన నేరమని, దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమనే స్పష్టమైన సందేశాన్ని ఈ నాటిక ద్వారా అందించారు.ఈ నాటికలో విద్యార్థులు తమ సృజనాత్మకత, ప్రతిభను ప్రదర్శించారు. రాగింగ్ బారిన పడిన కొత్త విద్యార్థి తీవ్ర మానసిక క్షోభకు గురై ప్రాణాన్ని పనంగా పెట్టే పరిస్థితి రావడం, అనంతరం పోలీసులు చట్టప్రకారం దోషులను కఠినంగా శిక్షించడం వంటి సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ హృదయాన్ని హత్తుకునే సన్నివేశాలు ప్రేక్షకులను కదిలించాయి. రాగింగ్‌కు అపోలో యూనివర్శిటీలో తావులేదని, ప్రతి విద్యార్థి గౌరవప్రదమైన వాతావరణంలో చదువుకునేందుకు కట్టుబడి ఉన్నామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎస్.ఎస్. షాని హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని రాగింగ్ వ్యతిరేకంగా ఏకమై నిలిచారు.

# అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి :** కోరుట్ల పట్టణంలోని సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన "అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ముందుగా గోపూజ, అన్నపూర్ణ దేవి పూజ అనంతరం జరిగిన అన్న సంతర్పణలో పట్టణం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ నేతృత్వంలో స్థానిక అర్చకులు భానుమూర్తి, దివాకర్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పుణ్యఫలాన్ని పొందారు.ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన భారత సంప్రదాయంలో భాగంగా పితృదేవతల సంతృప్తి, సమాజంలో భక్తి భావం పెంపొందించే ప్రయత్నంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అమావాస్య రోజున కొనసాగుతాయన్నారు.ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, సభ్యులకు, సేవలో పాల్గొన్న భక్తులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు మరింత పెద్ద స్థాయిలో ఈ అన్నప్రసాద సేవ కొనసాగించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా సమితి ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, అన్న ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, వొటారి చిన్నరాజన్న, అందె శివ ప్రసాద్, పల్లెర్ల మహేందర్, కంటం సదాశివ్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికలు



**నేటి సాక్షి హుజూరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో పాటు జమ్మికుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, కీలక నేతలు శుక్రవారం కాంగ్రెస్‌కు రాజీనామా చేసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు .చేరిన వారిలో ,తనుగులా మాజీ సర్పంచ్ రామస్వామి శంభునిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ,పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్ శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి రాచపల్లి సదానందం జైద శ్రీనివాస్ హుజురాబాద్ ప్రజానేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోని జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని, పార్టీలో కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్తుతో పాటు కనీస విలువ కూడా ఉండదని గ్రహించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడే బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు.స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కూడా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా అనుక్షణం ప్రభుత్వంతో పోరాడుతున్నారని, ఇకనుంచి మేము కూడా అతని బాటలోనే నడుస్తామన్నారు.అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనతో విసిగిపోయారని, ముఖ్యంగా రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కెసిఆర్ పాలనలో తెలంగాణలో రామరాజ్యం నడిచిందని, ఇప్పుడు రాక్షస పాలన నడుస్తుందని అన్నారు.పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ సస్యశ్యామలమైందని, దేశంలోనే అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలంతా తిరిగి కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని, భవిష్యత్తులో తప్పక కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, ఇకనుంచి రాబోయే అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జైయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# దహేగాం కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్సీ

- **విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్**



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 :** దహెగాం మండల కేంద్రం లో కస్తూరిభ గాంధీ పాఠశాలలోని వంటశాలను మరియు తరగతి గదులను.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు విద్య బోధన మరియు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు విద్యార్థులను ఉ పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారు పాఠశాలకు ప్లేయింగ్ సామగ్రి మరియు సోలార్ ప్యానెల్స్, వాటి సమ స్యలను దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఆయన స్పందించి సమస్యలను.ఎమ్మెల్సీ దండే విఠల్ .దృష్టికి తీసుకెళ్లగా అక్కడి నుండే ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా వివరి ంచారు.సమస్య ను పరిష్కరించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ సారించినట్లు పేర్కొన్నారు వారి వెంట మండల అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

- రోడ్లు ,భవనాలు-సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 22 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఉప్పల్-నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా పనుల జాతర



## కప్పాటి పాండురంగా రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె జాతర రెండవ విడుత కార్యక్రమలో భాగంగా కందుకూరు మండలం బాచుపల్లిలో ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్,కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80,000(ఎనభై వెలతో) నిర్మాణం చేసిన పశువుల సెడ్ ను మరియు 25 వేలతో నిర్మించనున్న కంపోస్టు పిట్ నిర్మాణం కొరకు ముగ్గును పోసి ప్రారంభిచిన అనంతరం. పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రూ. 2,199 కోట్ల తో పనుల జాతర కార్యక్రమం ద్వారా తెలంగాణ పల్లెల్లో లక్షకు పైగా పనులు లక్యంగా. మార్చి 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా ప్రజా ప్రభుత్వం కార్యచరణ రూపొం దించిందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణా భివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది.

### ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ.

ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు మరియు కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమము అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమములో జాతీయ ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు,మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం యుగెందర్ రెడ్డి,అనెగోని నవీన్ గౌడ్,మలగల విజయ్ కుమార్,కాటం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**నేటి సాక్షి, కోటపల్లి :** పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండలంలో కార్మిక శాఖ, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. దేవులవాడ గ్రామంలో 15 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్ సెంట్రల్ లైటింగ్ మరియు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మునిగిపోయిన పంట పొలాలను కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పరిశీలించారు. అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడి కేంద్రంకు భూమి పూజ కార్యక్రమంలో మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, జిల్లా కలక్టర్ దీపక్ కుమార్ పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాత కోటపల్లి మండలంలోని బాబరు చెలుక, సుందరశాల రాంపూర్, దేవులవాడ వెంచపల్లి ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ తో పంట నష్టపోతున్నారు. ప్రతీ సంవత్సరం ఇక్కడ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమీషన్ల కోసమే కట్టారని నేను ఎప్పుడో చెప్పడం జరిగింది. కేవలం కమీషన్ల కోసమే తుమ్మిదిహెట్టి నుండి ఇక్కడకు ప్రాజెక్టును మార్చడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోయిన అసెంబ్లీ సమావేశాల్లో ఇదే విషయాన్ని అసెంబ్లీలో చెప్పడం జరిగింది. ప్రాజెక్టుకు కరకట్టలు కట్టాలని సంబంధిత మంత్రిగారిని అడగడం జరిగింది. ఏదైతే వరదలను కంట్రోల్ చేసి బ్యాక్ వాటర్ రాకుండా చేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. నేను మంత్రి ఉత్తమ్ ని ఇక్కడ జరిగిన వాటిపైన ఒక ఎంక్వయిరీ కమీషన్ వేసి విచారణ జరపాలని కోరతాను. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది.ఇప్పటికే మునిగిన పంట పొలాలను గుర్తించి సర్వే చేయాలని అధికారులకు ఆదేశించాను అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల వరకే రాజకీయాలు-అభివృద్ధికి అందరు సహకరించాలి



- దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి విక్రయిస్తే చర్యలు తప్పవు
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్

**నేటిసాక్షి, రాయికల్ :**ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలని, ఆనంతరం పార్టీల కతీతంగా ప్రతిఒక్కరు అభివృద్దికి సహకరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్ తెలిపారు. రాయికల్ మండలం ఆలూర్, వీరాపూర్, ధర్మాజీపేట, తాట్లవాయి, కట్కాపూర్, దావన్పెల్లి, వస్తాపూర్, చింతలూర్, బోర్నపెల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో రూ.1కోటి 30లక్షల నిధులతో చేపట్టే పలు అభివృద్ది పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్రెడ్డితో కలిసి జగిత్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జగిత్యాల నియోజకవర్గాన్ని మెడికల్ హబ్గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దావఖానలు మంజూరైతే రాయికల్ మండలంలోనే 6 పల్లె దావఖానలు నిర్మిస్తున్నట్లు వివరించారు. సన్న బియ్యం పంపిణీతో పేదలకు నిజమైన ఆహర భద్రత లభిస్తుందని చెప్పుతూ ఎవరైనా దొడ్డు బియ్యాన్ని రిసైక్లింగ్ చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎంపిడిఓ బింగి చిరంజీవి, ఎంపిఓ సుష్మ, ఎఇ వెంకటప్రసాద్, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కాగ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పారశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామి కూలీలను ఘనంగా సన్మానించారు.

# విద్యుత్ అంతరాయం.



**నేటి సాక్షి జిన్నారం:** గుమ్మడిదల 132 కేవీ స్టేషన్ లో 33 కేవీ దుండిగల్ బ్రేకర్ మరమ్మతుల కారణంగా దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11కేవి సబ్ స్టేషన్ లోని ప్రకృతి నివాస్, బొంతపల్లి, దోమడుగు, అన్నారం వీరభద్ర నగర్ ఇండస్ట్రియల్ ఫీడర్ల పై ఉన్న పరిశ్రమలకు శనివారము 12:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఏ.డీ. దుర్గాప్రసాద్ బొంతపల్లి జిన్నారం ఏ.ఈ . లు రవీందర్,వెంకటేశ్వర్లు తెలిపారు.వినియోగ దారులు పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు.

# బ్రహ్మోత్సవాలకు తుడా చైర్మెన్ ఆహ్వానం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరిగే కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారి ని ఆహ్వానిస్తూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి పెంచల కిషోర్ గారు ఆహ్వాన పత్రికను, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారి దీవెనలు పొందాలని కోరారు.

# గోల్డెన్ మటన్ అండ్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 22 :** చిల్కానగర్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ రిలయన్స్ మార్ట్ పక్కన నూతనంగా ఇబ్రహీం జకీరియా గౌస్ లు ఏర్పాటు చేసిన గోల్డెన్ మటన్ , చికెన్ సెంటర్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధార పడకుండా సొంత వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని ప్రజలకు మెరుగైన సరసమైన ధరలకు మటన్ చికెన్ని అందించాలని అదేవిధంగా వారి వ్యాపారం అంచలంచలుగా ఎదిగి వారు బాగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్రెడ్డి, కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, బజార్ జగన్నాథ్ గౌడ్, రామాంజనేయులు, శ్యామ్ ఎండీ అసద్ మార్క శీను, ఫారూఖ్, ఉబేద్, రాకేష్ , తిరుపతి సాయికిరణ్ ప్రవీణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మదారి రమేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి బి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జన్మదినోత్సవం సందర్భంగా రమేష్ తన అభిమాన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా కొత్త కారును ప్రారంభింపజేసి, ఆమె చేతుల మీదుగా టెస్ట్ డ్రైవ్ చేయించడం విశేషం.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సీను నాయక్, సామ మహేందర్ రెడ్డి, పల్లె జంగయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా బృందం సభ్యులు సిలివెరీ సాంబశివ, వాసు బాబు, ప్రభాకర్, ఆదిల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

10

శనివారం
23 ఆగస్టు 2025


# సబితమ్మ చైతన్యము, భరోసానిచ్చే వీడియో లాంచ్

- సబితమ్మ చైతన్యము &భరోసానిచ్చే.. వీడియో ఆడియోను ప్రారంభించిన మాజీ మంత్రి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22 :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము ప్రజలకు కనులవిందు చేసే ఉత్తేజపరిచే స్వరాలు బిఆర్ఎస్ క్యాడర్ ను చైతన్యము మరియు భరోసానిచ్చే వీడియో, ఆడియోను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గము పరిధి జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ పాత్రికేయులు ఎన్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, సీనియర్ నాయకులు వెంకటరాజి రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ సౌజన్యంతో మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తలకు భరోసా నిచ్చే విధంగా, సబితమ్మ ఒక దేవత లాగా మహేశ్వరం నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడుతూ ప్రముఖ గాయకురాలు. ప్రభ పాడిన మహేశ్వరం గడ్డమీద సబితమ్మ అంటూ మొదలైన మధురమైన గానము యొక్క ఆడియో వీడియోను నియోజవర్గం కార్యకర్తలు నాయకులు నడుమ కరతాళ ధ్వనుల మధ్య సాదరంగా లాంచ్ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి ఈ యొక్క ఆడియో వీడియో యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా మ్యూజిక్ డైరెక్టర్ వేణుని సింగర్ ప్రభ ని శాలువా, మెమొంటతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు రాష్ట్ర నాయకులు డివిజన్ నాయకులు కార్పొరేషన్ నాయకులు మున్సిపాలిటీ నాయకులు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు మహిళా నాయకులు సోషల్ మీడియా వింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సన్మానం




**నేటి సాక్షి, రాయికల్ :** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనిని విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధి కూలీలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి లింగారెడ్డి, వికలాంగుల జాబితాకు చెందిన లక్ష్మి, నర్సరీలో వన సేవగా కృషి చేసిన మల్లయ్య, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది కండ్లపెల్లి బాజయ్య లకు గ్రామ సభ వేదికగా ఘనంగా సన్మానం చేశారు. గ్రామస్థులు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ, కూలీల శ్రమతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బంధరపు మహేష్, బెజ్జంకి మోహన్,జకిలేటి హరీష్ రావు, ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఖాతాదారులు కేవైసీ అప్డేట్ చేసుకోవాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులు తప్పనిసరిగా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్బీఐ ఆదేశాల మేరకు,బ్యాంకు సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండాలంటే ఖాతాదారులు తమ ఆధార్,పాన్ కార్డు,పాస్ ఫోటోతో బ్యాంకుకు వచ్చి సెప్టెంబర్ 30వ తేదీ లోపు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రపంచ వ్యవస్థాపనా దినోత్సవం




**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 22 :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధి కేంద్రం (ఇడిసి) ఆద్వర్యంలో ప్రపంచ వ్యవస్థాపనా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా , ఇడిసి సమన్వయ కర్త డా.సిహెచ్ సత్యనారాయణ కార్యక్రమం నిర్వహించారు. సభాధ్యక్షులు డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నమైన ఆలోచనలు, ఆవిష్కరణలతో స్వయం ఉపాధితో ముందుకు సాగాలని కోరారు. అతి త్వరలో ఎంఎస్ఎంఇ భాగస్వామ్యంతో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించనున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎరవిప్రసాద్, ఇడిసి సభ్యులు డా.ఎన్ రాజశ్రీ, ఎల్ అనూష, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన నూతన కమిటీ సభ్యులు

**సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికలు, కాలనీలో అభివృద్ధి అవసరాలు గురించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పన్నాల తులసి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పాలమూరు రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకటేష్, కోశాధికారి బైకారులు మురళీధర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ హైదరాబాద్ - కలెక్టరేట్ ముట్టడి

- చిలుకానగర్ బీజేపీ అధ్యకులు డప్పు దత్త సాయి అరెస్ట్




**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 22 :** ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణకు అవసరం లేదు కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ పర్యటనలకే పరిమితమైన సీఎం తెలంగాణకు అవసరం లేదు! పురపాలక శాఖ మంత్రిగా కమిషన్లకే పనిచేసే రేవంత్ రెడ్డి తెలంగాణకు అవసరం లేదు! ప్రజల కోసం తెలంగాణ కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుంది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపుమేరకు "సేవ్ హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం సెక్రటేరియట్ వద్దకు దూసుకెళ్తుండగా, పోలీసు బలగాలు చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్త సాయి ని అరెస్ట్ చేసి అంబర్పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ అరెస్ట్ చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు కాంటెస్ట్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు యం. ఫణీంధర్ ఉప్పల్ అసెంబ్లీ సీనియర్ నాయకులు గోనె అంజయ్య, గంజి శ్రీకాంత్, పోలోజు శ్రీనివాస్ చారి, వెంకట్ ముదిరాజ్, రమేష్, వినయ్ తదితరులు ఉన్నారు.

# గ్రామ సభ ఆమోదంతోనే పనులు అప్పగించాలి

## ఎంపిడిఓ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన



**నేటిసాక్షి, రాయికల్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన సిఆర్ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్, ఇజిఎస్ పనులను గ్రామసభ ఆమోదించిన వారితోనే చేయించాలని రాయికల్ ఎంపిడిఓ కార్యాలయం ముందు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో చిరంజీవిని కలిసి అభివృద్ధి పనులను ఎవరికి పడితే వారితో పైరవీకారులతో చేయించవద్దని దాంతో పనుల్లో నాణ్యత లోపిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన సిఆర్ఆర్, ఎస్సీ సబ్ప్లాన్, ఇజిఎస్ నిధులతో సిసి రోడ్లు, మురికికాల్వలు, ఇతర పనులు జరుగనున్నాయని అయితే గ్రామసభ ఆమోదం పొందిన వ్యక్తులతోనే పనులు చేయించాలని కోరారు. కొందరుఅధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎవరికి నచ్చిన వ్యక్తి ఉంటే వారికే పనులు అప్పగిస్తున్నారని, అలా చేస్తే బాధ్యతరాహిత్యం కింద వస్తుందని ఖచ్చితంగా గ్రామ సభ ఆమోదం తర్వాతనే వారికే పనులు అప్పగించాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఆనంతరం ఎంపిడిఓ చిరంజీవికి వినతిపత్రం అందజేసారు.

# 'జగిత్యాలలో 'ఈశా- గ్రామోత్సవం' సందడి

## 'ఈశా- ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆహ్వానం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గ్రామీణ యవత క్రీడాస్ఫూర్తికి వేదికగా నిలిచే 'ఈశా గ్రామోత్సవం' ఈసారి జగిత్యాలలో జరగబోతుండటంతో జిల్లావాసుల్లో ఉత్సాహం నెలకొంది. ఆగస్టు 23 న మినీ స్టేడియం క్రీడాకారులతో కిక్కిరిసి పోనుంది. క్రీడలు, సంస్కృతి కలిసే పండుగలా జరిగే ఈ గ్రామోత్సవం దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద క్రీడా ఉత్సవంగా పేరు తెచ్చుకుంది.

### ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం ప్రధాన లక్ష్యం.. గ్రామీణ భారతదేశంలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, సామాజిక స్పృహ, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంచడం. గ్రామీణుల మధ్య సఖ్యతను పెంపొందించడం. ఈ కారణంగానే ఈ పోటీల్లో ప్రొఫెషనల్ ఆటగాళ్లకు చోటు లేదు. ఒక్కో జట్టులోని ఆటగాళ్లు అంతా ఒకే గ్రామానికి చెందినవారే కావాలి అన్న నిబంధన 'ఈశా గ్రామోత్సవా'నికి ప్రత్యేకతను తెచ్చిపెడుతోంది.

### ఈసారి జగిత్యాలలో..

ఈసారి జగిత్యాలలో జరిగే పోటీల్లో పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి. తమ జట్లను ఉచితంగా నమోదు చేసుకున్న ఆటగాళ్లు ఇప్పటికే ఉత్సాహంగా సిద్ధమవుతున్నారు. గెలిచిన మొదటి నాలుగు జట్లకు నగదు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు లభించనున్నాయి. అదనంగా ప్రతి విభాగంలో తొలి రెండు జట్లకు ప్రత్యేక ఈశా రిజువినేషన్ ట్రోఫీ అందజేయనున్నారు. విజేతలకు పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ విభాగాల్లో చెరో రూ.5 లక్షల నగదు బహుమతి ఇవ్వబడుతుంది. మొత్తంగా కోటి రూపాయలకు పైగా బహుమతులు అందజేయడం విశేషం.

### క్రీడలకే కాదు సంప్రదాయ కళలకూ చోటు

ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, గ్రామీణ ఆటలు, సాంప్రదాయ కళలకు కూడా వేదికగా నిలుస్తాయి. పోటీలకు వచ్చే ప్రజలు కూడా సరదా ఆటలు ఆడుతూ వేడుకలో భాగమయ్యే అవకాశం ఉండడం విశేషం. అందువల్ల మినీ స్టేడియం ఉత్సవరంగంలా మారనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఇప్పటివరకు 'ఈశా గ్రామోత్సవం' 8,412 జట్లు, 1,00,167 మంది క్రీడాకారులను తన వేదికపైకి రప్పించి విశేష రికార్డు సృష్టించింది. ఈసారి ఆ సంఖ్యను మరింత పెంచుతుందని ఆశాజనకంగా ఉంది. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్, డివిజనల్, ఫైనల్ అనే మూడు దశల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 10 జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లో 12 జిల్లాల్లో ఈ పోటీలు జరుగుతుండగా, ఫైనల్ సెప్టెంబర్ 21న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్ ఆదియోగి సమక్షంలో సద్గురు, వేలాది మంది సాక్షిగా అంగరంగ వైభవంగా జరగనుంది.

### ప్రముఖులకు ఆహ్వానం

ఈశా గ్రామోత్సవం కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదు, ఒక పెద్ద సామాజిక వేడుక. గ్రామీణ ప్రతిభను వెలికి తీస్తూ, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంచే ఈ వేదికను మరింత విజయవంతం చేయడానికి మీడియా మిత్రులందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామంటూ.. జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లతకు..జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు..ఎమ్మెల్యే సంజయ్..ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు..పార్టీ ప్రముఖులకు 'ఈశా ఫౌండేషన్' తరపున ముఖ్యులు ఆహ్వానించారు. మరిన్ని వివరాలకు: మణిదీప్ %- 8686272292 ఈశా ఫౌండేషన్ వాలంటీర్స్ విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
23 ఆగస్టు 2025


# రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలి

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో రైతులకు అవసరమైన యూరియా అందకపోవడం వలన, మండలంలోని రైతాంగం అంతా కూడా తీవ్రమైన ఆందోళనకు గురవై, యూరియా కోసం నిత్యం దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు వచ్చి యూరియా లేక తీవ్రమైన నిరాశతో ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం దామరచర్ల మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ.సురేందర్ సింగ్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు యూరియా లేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ రైతులను పట్టించుకోకుండా ఒకరిపై ఒకరు నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని, రైతులను యూరియా అందించడంలో పూర్తిగా రెండు ప్రభుత్వాలు విఫల మైనయని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారం భంలోనే వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళిక లేకపో వడం వలన, ఖరీఫ్ సీజన్ లో రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాట్లు వేసి నేటికి సుమారు 20 రోజులు కావస్తున్న ఇంతవరకు యూరియా లేకపోవడం వలన రైతుల పంటలు దెబ్బతినే పరిస్థితి కనబడుతోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన, రాష్ట్రంలోనే అన్ని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలలో రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో క్లస్టర్ వైస్ కాకుండా, గ్రామపంచాయతీ యూనిటీగా తీసుకొని రైతులకు అందజేయాలని, లేనిపక్షంలో దామరచర్ల మండలంలోని రైతాంగం అందరిని కూడా సమీకరించిస్ సమస్యలను పరిష్కారం అయ్యేంత వరకు సమరశీల పోరాటాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, కోటిరెడ్డి, దయానంద్, మట్టారెడ్డి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు



## ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైజిమ్, జే ఆచార్య

**నేటి సాక్షిరాజేంద్రనగర్ ఆగస్టు 22 :** అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు ఈనెల 23, 24వ తేదీలల రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజిం నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు. శంషాబాద్ ఎస్ ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు.ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్డ్ ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్‌ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పోటీలు కలవన్నారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచురల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు. వీటికి తోడు ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్, ఫిట్‌ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్, గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్, అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు, లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఐసీఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ–డోపింగ్ ప్రోటోకాళ్ళు అమలు చేయనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌ను అత్యాధునిక ఎల్‌ఈడీ స్టేజ్7 ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచరల్ ఫిట్‌నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అథ్లెట్లకు, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందన్నారు. మూడు రోజుల ఈ ఈవెంట్‌లో 22వ తేదీన 400 మందికి పైగా అథ్లెట్ల రిజిస్ట్రేషన్, మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. 23, 24 తేదీల్లో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు. వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని తెలిపారు. ఈ పోటీలకు ఐసీఎన్ ఇండియా ఛానెల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచరల్ అథ్లెట్లకే అనుమతి ఉందన్నారు. అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసీఎన్ యాంటీ–డోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో వేసే ఆఫ్–సీజన్ టెస్టులు, ఇన్–సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్, వెల్‌వర్స్డ్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య సేథ్ పాల్గొన్నారు. ఐసీఎన్ గురించి ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్‌డొనాల్డ్ స్థాపించారు. మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్. ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది. 'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్‌నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్‌లో న్యాయం, నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఐసీఎన్ ఇండియా గురించి ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్‌నెస్ ఫెడరేషన్‌లలో ఒకటి. ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది. ఫిట్‌నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది. త్వరలోనే పిల్లల పోటీలు (కిడ్స్ కాంపిటిషన్స్) కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. టైటిల్ స్పాన్సర్ వెల్‌వర్స్డ్ గురించి భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్‌నెస్ బ్రాండ్ వెల్‌వర్స్డ్. ఇది మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ.. ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉంది. అథ్లెట్లకు వేదికపై, వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోంది.

# పాడి పరిశ్రమ రంగం అభివృద్ధి కి ప్రభుత్వం కృషి

## రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రజా ప్రభుత్వం చేయూత అందిస్తుంది-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** పాడి పరిశ్రమ రంగం అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తూ పాడి రైతులను ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో చందుర్తి మండలం సనుగుల గ్రామంలో లబ్ధిదారులకు పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గెదలను పంపిణీ చేశారు.. గోవిందరాజుల స్వామివారిని ప్రభుత్వ విప్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వవిప్ మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గతంలో ప్రతి గ్రామంలో పశు సంపద ఉండేది కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా పశు సంపద తగ్గిపోతుందని అన్నారు. ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో సైతం పాల ప్యాకెట్ల పై ప్రజలు ఆదారపడు తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల ద్వారా పాడి రైతులకు చందుర్తి మండల పరిధిలో 21 యూనిట్లను, సనుగుల లో 7 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మీరు ముందుకు వస్తే ప్రతి ఇంటికి ఒక గేదెను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు. ఇప్పుడు ఉన్న యూనిట్లకు అదనంగా మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు.. స్వయం ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్ళు ఇస్తే మల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.. పది సంవత్సరాలు ప్రజలు ఎదురు చూసిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని,దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ 10 లక్షల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఎర్ర చెరువు పటేల్ చెరువులకు ప్రత్యేక ప్రణాళికలు.సనుగుల గ్రామంలోని ఎర్ర చెరువు పటేల్ చెరువుల,ఆశిరెడ్డిపల్లి కొత్తచెరువు కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇందులో భాగంగా ఉన్నటువంటి రోజున అధికారులు సర్వే చేశారని త్వరలోనే నివేదిక రానున్నట్లు తెలిపారు. ఈ చెరువులో మన ప్రాంతంలో తూర్పు పడమరల ఉన్నాయని ఇవి పూర్తిగా నీటితో నిండితే మన ప్రాంతంలో భూగర్భ జలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు సాగునీటితో పాటు త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో సిరిసిల్లకు ఎన్టీఆర్ వచ్చిన సందర్భంగా వారి నోటి నుండి ఎర్ర చెరువు పటేల్ చెరువు అని విన్నామే కానీ మళ్లీ వాటిని పట్టించుకున్న వారే లేరని అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో మీ బిడ్డగా వాటి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సనుగుల గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు మిగతా పనులను తొందరగా ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు..

# ఇంకుడు గుంతలకు ప్రాధాన్యం ఇవ్వండి: కేఎల్ఆర్

## ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్మాణం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....వర్షాకాలంలో పడుతున్న ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి ఉండదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ్టి నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పనుల జాతర – 2025లో ఇంకుడు గుంతలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలను కోరారు కేఎల్ఆర్.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్లు సహా మౌలిక సదుపాయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కిచ్చెన్న కోరారు.పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2199 కోట్ల రూపాయల లక్ష పనులకు పైగా శ్రీకారం. పనుల జాతరతో.. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తోందని లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జలసంరక్షణ, వ్యవసాయాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరుగుదల, గ్రామీణ రోడ్లు, కమ్యూనిటీ టాయిలెట్స్ సహా వివిధ పనుల జాబితాను పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని... అందుకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలని కేఎల్ఆర్ కోరారు.

# మంత్రికి బాలాపూర్ ఉత్సవాలకు ఆహ్వానం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 22:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరిగే.. గణేష్ ఉత్సవాలకు రావాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ....బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు మరియు రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, నాయకులు ఎల్మెటి అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి : జనసేన పార్టీ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. మెగా అభిమానులు, జనశ్రేణులతో కలసి రుయా హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే బర్త్డే కేకును కట్ చేసి, అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ.. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెగాస్టార్ పద్మ విభూషణ్ కొణిదల చిరంజీవి పై మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. మెగా కుటుంబం పై అభిమానులు చూపించే ప్రేమ, అనురాగాలే చిరంజీవి, పవన్ కళ్యాణ్ లకు శ్రీ రామ రక్షా అని వారు స్పష్టం చేశారు. ఈరోజు చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. బాబ్జి, సుమన్ బాబు, మునస్వామి, రాజమోహన్, ఆనంద్, జీవకోన సుధా, లక్ష్మీపతి, హేమంత్, పురుషోత్తం, సాయి, ఆది, రమేష్ నాయుడు, సుమంత్, సుధాకర్, మదు, జీవన్, శ్రావణ్, అమృత, చందు, మార్కెట్ యువరాజ్, మాధవ రావు, వెంకటేష్, శేషాద్రి, జానకిరామ్, ప్రభాకర్ రెడ్డి, కిషోర్, ఉదయ్, కృష్ణ, పవన్, ముఖేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కు శుభాకాంక్షలు

**సీఎం చంద్రబాబు, సహచర ఎంపీలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు (ఢిల్లీ) :** దేశరాజధాని హస్తినలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు..., శుక్రవారం ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ , సహచర ఎంపీలతో .. ఎన్డీఏ భాగస్వామి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ న్ను మర్యాదపూర్వకంగా కలిసారు. దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కాబోతున్న సిపి రాధాకృష్ణన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# నానో యూరియా పై రైతులకు అవగాహన



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 22 :** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామంలో రైతులకు నానో యూరియా పై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి మాట్లాడుతూ.. రైతులకు నానో యూరియా యొక్క ప్రయోజనాలను వివరించారు. 500 మిల్లీల నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానమని తెలియజేశారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో ఖర్చు తక్కువ అవుతుందని, నేరుగా ఆకుల పైన పిచికారి చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని, పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , వాతావరణ నీటి కాలుష్యం మరియు భూమి కాలుష్యాన్ని కూడా నానో యూరియా వాడడం వల్ల తగ్గించవచ్చని సూచించారు. అనంతరం రామాచారి అనే రైతు ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో నానో యూరియా, నానో డిఏపి పిచికారి చేయగా వారి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మరియు రైతుల పాల్గొన్నారు.

# ఇంటర్ దూరవిద్యా ప్రవేశాలు ప్రారంభం

**ఎన్ఐఓఎస్ ద్వారా విద్యార్థులకు బంగారు అవకాశం**



**నేటి సాక్షి - కరీంనగర్ :** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ NIOS ఆధ్వర్యంలో 2025%-%26 విద్యా సంవత్సరానికి ఇంటర్ దూరవిద్యా ప్రవేశాలు ప్రారంభ మయ్యాయి. కరీంనగర్‌లోని శ్రేయ ఒకేషనల్ జూనియర్ కళాశాల (సెంటర్ కోడ్: 470085)లో ఈ ప్రవేశాలు జరుగు తున్నాయని సెంటర్ కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ తెలిపారు. ఆగస్టు 31 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు ఇంటర్ చదవని వారు, చదువు మధ్యలో మానేసినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పై చదువులు కొనసాగిస్తే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సూచించారు. ప్రవేశానికి 10వ తరగతి మెమో..కుల ధ్రువీకరణ పత్రం..ఆధార్ కార్డు..వంటి ధృవీకరణ పత్రాలను..రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు..జతచేయాల్సి ఉంటుందన్నారు. ఎంపీసీ, బిపీసీ, సీఈసీ, హెఇసీ, ఎంఇసీ కోర్సులు లభ్యమవు తాయన్నారు. ప్రవేశాల కోసం విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో శ్రేయ ఒకేషనల్ జూనియర్ కళాశాల (470085), కరీంనగర్

# రోడ్డు ప్రమాదంలో వికలాంగుడి మృతి

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బరతాల రాజేంధర్ (30) అనే వికలాంగుడు మృతి చెందినట్లు రాయికల్ ఎఎస్ఐ దేవేంధర్నాయక్ తెలిపారు. ఎఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాజేంధర్ హన్మాన్ గుడి నుండి తన ఇంటికి పాకుతూ రోడ్డు దాటుతుండగా అదే సమయంలో జగిత్యాల నుండి కొత్తపేట గ్రామానికి వెళ్లుతున్న నైట్ హాల్ట్ ఆర్టీసి బస్సు (ఎపి15ఎక్స్0104) ఢీకొనగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులు జగిత్యాల ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వరంగల్కు రెఫర్ చేసారు. వరంగల్కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడని ఎఎస్ఐ చెప్పారు. మృతుడి తల్లి బరతాల గౌరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్టీసి డ్రైవర్ చొప్పరి సారయ్యపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎఎస్ఐ వివరించారు.

# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించాలి

- **చందుర్తిలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం**

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జె.రమేష్ సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు పలు మార్గదర్శకాలను విడుదల చేశారు.

**తప్పనిసరిగా అనుమతి అవసరం..**

గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు ముందుగా పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. మండప వివరాలు, ప్రతిమ ఎత్తు, నిమజ్జనం తేదీ, ప్రదేశం వంటి సమాచారాన్ని తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసి, ఆన్‌లైన్‌లో అనుమతి పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీస్ సూచనలు మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు.

**భద్రతా చర్యలు తప్పనిసరి..**

విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలని, నాణ్యత గల వైర్లను వాడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని, శబ్ద కాలుష్యం తగ్గించడానికి రెండు స్పీకర్లకే పరిమితం కావాలని తెలిపారు. మండపం వద్ద 24 గంటలు వాలంటీర్ ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు ఫ్లెక్సీ ద్వారా ప్రదర్శించాలని ఆదేశించారు.

**నిషేధిత కార్యక్రమాలు నిలిపివేయాలి..**

మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు, అసభ్యకర నృత్యాలు పూర్తిగా నిషేధమని పోలీసులు హెచ్చరించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు, పాటలు చేయరాదని తెలిపారు. పోలీస్ తనిఖీల కోసం ప్రతి మండపం వద్ద పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు.

**అప్రమత్తతతో ముందుకు సాగాలి..**

మండపాల వద్ద అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక




పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా సాగేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు.

# కార్పొరేట్ కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాల

- **3 కోట్ల14 లక్షల రూపాయలతో సిటి స్కాన్**
- **కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి :** కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్, వైష్ణవి,




నరసింహా, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో డబుల్ బెడ్రూం ఇళ్లు



- **డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలి**
- **సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్.**

**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 22 :** కూసుమంచి మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజల పరిస్థితి దారుణంగా ఉందని, వెంటనే ఆ ప్రాంతంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ బాధితులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి క్యాంప్ కార్యాలయం పక్కనే ఉన్న కూడా డబుల్ బెడ్ రూమ్ వాసులను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందని విమర్శించారు. సీసీ రోడ్లు లేక, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం వచ్చిన తర్వాత మురుగునీటితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ నిరంతరం వాటర్ సరఫరా కావడం లేదని ,వారానికి ఒక్కసారి మాత్రమే నీటి సరఫరా అవుతుందని తెలిపారు. రాత్రి వేళల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెళ్లాలంటే సరిగ్గా వీధిలైట్లు కూడా లేవని ఆరోపించారు. వీధిలైట్లు సరిగ్గా లేక ఇండ్లలోకి పాములు, తేళ్లు, ఇతర కీటకాలు ఇళ్లల్లోకి వచ్చి ఈ పరిస్థితుల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ లో సమస్యలను పరిష్కారం అయ్యేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు గోపి వెంకన్న, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నెల్లూరి వెంగళరావు, గ్రామ నాయకులు మీసాల వెంకటేశ్వర్లు, కొక్కిరేణి వెంకన్న, నలగాటి బాలయ్య,చావా వెంకటేశ్వర్లు, మందా నాగేశ్వరరావు, కొక్కిరేణి గురవయ్య, వేము రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ కార్తీక్, డబల్ బెడ్ రూమ్ బాధితులు పాల్గొన్నారు

# మాయమైన పల్లెప్రగతి, పట్టణ ప్రగతి

- **మంచం పట్టిన గ్రామాలు, పట్టణాలు.**
- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**

**నేటి సాక్షి వికారాబాద్:** గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం కెసిఆర్ ముందు చూపుతో ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే సత్సంకల్పంతో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రతి గ్రామపంచాయతీకి ఒక ట్రాక్టర్, ట్యాంకర్‌ను సైతం ఏర్పాటు చేయించడం జరిగింది. దాంతో గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటి నుంచి చెత్త సేకరించేవారు.ఈ చేతగాని కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేయడంతో గడ్డి విపరీతంగా పెరగి, ఇంటింటా చెత్త సేకరణ లేక ప్రజలు నిత్యం డెంగీ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు.మాయమైన పల్లెప్రగతి, పట్టణ ప్రగతి - మంచం పట్టిన గ్రామాలు, పట్టణాలు కెసిఆర్ పాలనలో వర్షాకాలం రాక ముందే పల్లెప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలకు పట్టణాలకు నిధులు విడుదల చేసి, ప్రతి గ్రామంలో నర్సరీల ఏర్పాటు, ట్రాక్టర్లు-ట్రాలీల కొనుగోలు, హరితహారం కింద మొక్కలు నాటడం, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లెపకృతి వనాలు, రైతు వేదికలు, ఇంటింటికీ చెత్త సేకరణ, వీధులు-మురికి కాల్వలను శుభ్రం చేయడం, పాత ఇండ్ల శిథిలాలను, చోట్ల పొదలు-తుప్పలు-మురికి తుమ్మలను తొలగించడం, ఖాళీ ప్రదేశాలు శుభ్రం చేయడం, పాత-పనిచేయని బోర్లను మూసివేయడం, నీరు నిల్వ ఉండే గుంతలను పూడ్చివేయడం, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రంచేయడం, మార్కెట్లు-సంతలు నిర్వహించే ప్రదేశాలను శుభ్రం చేయడం వంటి పనులు చేపట్టేవారు. దీంతో అప్పట్లో ఇంతగా విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలలేదు. కెసిఆర్ పాలనలో “పల్లె ప్రగతి” వల్ల మొన్నటి దాకా మురిసిన పల్లెలు.... ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్ల నేడు మురికి కూపాలుగా తయా రవుతున్నాయి. “పట్టణ ప్రగతి” తో మెరిసిన పట్టణాలు సమస్యలతో కొట్టుమిట్టడు తున్నాయి.ఈ చేతగాని కాంగ్రెస్ పాలనలో కనీసం చెత్త ట్రాక్టర్లకు డీజిల్ కూడా సమకూర్చలేని దుస్థితి నెలకొంది.అపరిశుభ్ర వాతావరణం సర్వరోగాలకు సింహద్వారం అన్నట్టు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో సకల వ్యాధులు చాపకింద నీరులా వ్యాపించి ప్రాణాంతకంగా మారుతున్నాయి. గ్రామాలు, పట్టణాలు మంచం పడుతున్నాయి పట్టణ డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో రోజుల తరబడి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంది.చెత్తను తొలగించకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో పారిశుధ్యం సమస్యను పరిష్కరిం



చాలని, అటుపల్లెలు ఇటు పట్టణాలను బాగు చేయాలని లేదంటే పాలకులు అధికారులు గ్రామాల్లో, పట్టణాల్లో తిరిగే పరిస్థితి ఉండదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
23 ఆగస్టు 2025


# ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ

- ఘనంగా కుంకుమ పూజలు
- అమ్మ వారికి ఒడిబియ్యం సమర్పణ



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా జిల్లాలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఒడిబియ్యం సమర్పించారు. భజనలతో, పారాయణాలతో ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

**లలితామాత ఆలయంలో ప్రత్యేక పూజలు**

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినులు లలితాసహస్రనామ పారాయణం చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు స్వీకరించారు.

**సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనత**

జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. లలితాసహస్రనామ పారాయణం అనంతరం ఒడిబియ్యం సమర్పించారు. లక్కీ డిప్ ద్వారా ఎంపికైన మహిళలకు అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనాలతో అందజేయడం విశేషం.

**ఇతర ఆలయాల్లోనూ శ్రద్ధాభక్తులు**

అష్టలక్ష్మి దేవాలయం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం తదితర ఆలయాల్లోనూ ఘనంగా పూజలు జరిగాయి. భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, పెద్ది అశ్విని, గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయశ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత జాగ్రత్తగా ఉండాలి




- అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జీ. రమేష్
- ఎన్జీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**నేటిసాక్షి, నల్లగొండ :** పట్టణంలోని నాగార్జున కళాశాల ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్స్, ఎన్ సిసి మరియు పీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సును ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి రమేష్, సైబర్ క్రైమ్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ టి. లక్ష్మీనారాయణ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.పి మద్దిలేటి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జీ. రమేష్ మాట్లాడుతూ, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, ఈ సైబర్ నేరాలలో మొబైల్ సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. మొబైల్ సైబర్ నేరాలలో మాల్ వేర్, అవాంఛిత, యాడ్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అనంతరం సైబర్ క్రైమ్ డిప్యూటీ చీఫ్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ టి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ, పెరిగిన టెక్నాలజీతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతూ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారులు, ఉద్యోగులు, యువకులు వృద్ధులు, విద్యార్థులను మోసం చేస్తూ ఆన్ లైన్ సైబర్ నేరాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. సైబర్ నేరాలలో తెలంగాణ 10వ స్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ ఫోరం ట్రస్ట్ ఫౌండర్ హెచ్ దయానంద, తెలుగుశాఖ అధ్యక్షులు డా.వెల్దండి శ్రీధర్, పీస్ ఫోరం సభ్యులు అశోక్ వర్ధన్, యన్ సి సి కేర్ టేకర్ సి ఎచ్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య, ఎం వెంకటరెడ్డి, డాక్టర్ ఏ మల్లేశం డాక్టర్, బొజ్జ అనిల్ కుమార్, కే శివరాణి, ఎం సావిత్రి బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎన్ సి సి కాడేట్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బురాన్ పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.



**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి లో పల్లెల్లో పనుల జాతర - 2025 లో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన,పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు, బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్లను కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసిల్దార్ కు స్పీకర్ సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాలను ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలోచనలతో మంచి లాభాలు




## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ మున్సిపల్ లోని పరిధిలో నీ రామయ్య గూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన సినీనెస్ట్ ప్రయివేట్ థియేటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా నిర్వాహకులు రానా, కోటిలింగం లను అభినందించారు. కొత్త ఆలోచనలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకెళ్తే లాభాలు పొందే అవకాశాలు ఉంటాయని వికారాబాద్ ప్రయివేట్ థియేటర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు సుభాన్ రెడ్డి,శ్రీనివాస్ ముదిరాజ్, యాదయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## ఆర్టీఏ మెంబెర్ శ్రీనివాస్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట, ఆగష్టు 22(రేగుంట ప్రసాద్) :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని డిస్ట్రిక్ట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ అంకతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో కొత్త దనాన్ని చూపెడుతున్నామన్నారు. దీనిలో భాగంగా పోతపెల్లిలో పాఠశాల ప్రహరీ గోడను నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా వెంకటాపూర్ లో అంగన్వాడీ పాఠశాలకు భూమి పూజ చేశామన్నారు. అంతేకాకుండా వెంకట్రావు పేట్, బలరావు పేట్ లలో పశువుల కోసం పాకలు నిర్మించినట్లు వివరించారు. అనంతరం పలువురు లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ వైస్ చైర్మన్ ఆరీఫ్, ఏం పీ డీ ఓ సరోజ, పార్టీ మండలాధ్యక్షుడు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, నాయకులు సుధాకర్, మోహన్, రాము, చిన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా ఎస్పీకి భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి చేసిన విశేష సేవలకు గాను భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం లభించింది. భారత నౌకాదళ ఉప అధిపతి, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కె. నారాయణ రెడ్డి విధి నిర్వహణలో చూపించిన అంకితభావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యానికి ఈ ప్రశంస పత్రం లభించింది. ఈ గౌరవం పొందడం పట్ల కె. నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొనడం జరిగింది.

# ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలి.

## సూపర్డెంట్ ఆకుల శ్రీనివాస్.

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్):** ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలి అని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆస్పత్రిలో రోగులకు, సిబ్బందికి వైరల్ జ్వరాల ప్రభావితం ఎక్కువగా ఉందని ప్రతి ఒక్కరు మాస్క్ ధరించాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆరోగ్య సమస్యలు ఏమి ఉన్న వైద్యులనుసంప్రదించాలన్నారు.స్వంత వైద్యం చేసుకోకూడదు, స్వంతంగా మందులు వాడకూడదు,ఆసుపత్రి పరిసరాలలో పాన్ తంబాకు లాంటివి వేసుకొని పరిసరాల్లో ఎక్కడ పడితే అక్కడ ఉమ్మివేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ పవిత్ర, డాక్టర్ కృష్ణ, డాక్టర్ స్రవంతి,ఆసుపత్రి సిబ్బంది, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గుండాల గంగమ్మ తిరునాళ్ళు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ మండల పరిధిలోని దుర్గసముద్రం జగనన్న కాలనీలో గుండాల గంగమ్మ తిరునాళ్ళు ఈనెల 17వ తేదీన ఘనంగా ప్రారంభమై శుక్రవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా గత వారం రోజుల పాటు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దీపా రాధన చేసిన తరువాత కాలనీలోని ప్రతి ఒక్కరు అమ్మవారి పొంగళ్లు పెట్టి జంతుబలులు గావించారు. అమ్మవారికి సమర్పించే పొంగళ్లను మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకు వచ్చారు. అనంతరం పొంగలితో తయారు చేసిన అన్న ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు సకలసౌకర్యాలు కల్పించడానికి జగనన్న కాలనీలోనే నివాసముంటున్న నరసింహారెడ్డి కుటుంబీకులు సుమారు రూ.5లక్షల వరకు ఖర్చు చేసి ఆలయం వద్ద మౌళిక సదు-పాయాలు కల్పించారు. కాలనీలో ప్రతి ఒక్కరు అమ్మవారి దీవెనలతో సంతోషంగా జీవితం గడపాలని ఆయన ఆకాక్షించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శనివారం
23 ఆగస్టు 2025


# మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం



- హామీలు అమలు చేయటంలో శూన్యం.
- బి ఆర్ స్ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి

**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** తెలంగాణ ప్రజలను బూటకపు మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చారని బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నల్లా భూపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నికల్లో చెప్పిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతుందని,కనీసం కనికరము లేని కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఇంత దురుసు ప్రవర్తన ఏమిటి?అని ప్రభుత్వని దుయ్యపుట్టారు.ఎన్నికల మేనిఫెస్టో లో నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు.ఇప్పటికైనా మొండి వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.అనంతరం మండల ప్రధాన కార్యదర్శి గుగులో శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పేరు చెప్పి యువతను మోసం చేశారని,రాష్ట్రంలో య-ువతకు ఆ పథకం ఊసే లేదన్నారు. అంతేకాకుండా ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం ప్రతి నెలకు 2500 రూపాయలు అని చెప్పి,కాలం వెల్లబుర్చుకుంటూరని అని అన్నారు. రైతులకు కనీసం రుణమాఫీ 40% కూడా పూర్తికాలేదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యండి అఫ్జల్, పార్టీ సీనియర్ నాయకులు పి వీరయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బోస్, మండల పార్టీ నాయకులు, కల్వకుంట్ల బిక్షం,కాకాని వెంకటేశ్వర్లు,దొంగరి నాగేశ్వరరావు,మాజీ ఉప సర్పంచ్ ఎస్డి కమల్,కంటూ శ్రీకాంత్,భూక్య జయరాం, మట్టపల్లి శ్రీను,బెల్లంకొండ ఏడుకొండలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం

- ఆగష్టు-29న 'వనమహొత్సవ స్పోర్ట్స్ డే' సందర్భంగా

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 29న 'వనమహొత్సవ స్పోర్ట్స్ డే %-% 2025' ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.జగిత్యాలలో కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు %-% రాష్ట్రస్థాయి క్రీడలకు ప్రతినిధుల ఎంపిక జరుగనున్నట్టు పేర్కొన్నారు.గెల్లబోయి రెక్, జగిత్యాలలో జరుగనున్న ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కలిగిన క్రీడాకారులు పాల్గొనబోతున్నారని వివరించారు.

## క్రీడాకారులలో ఉత్సాహం

ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ (19 ఏళ్ల లోపు బాలురు, బాలికలు), బ్యాడ్మింటన్ (20 ఏళ్ల లోపు బాలురు, బాలికలు) పోటీలు నిర్వహించనున్నారు. ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు క్రీడాకారులు తమ ఆటల కోసం హాజరుకావాలని జిల్లా క్రీడా అధికారులు సూచించారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

## 28న క్రీడాకారుల ఎంపిక

ఈ క్రీడలలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక ఆగస్టు 28న సాయంత్రం 4 గంటలకు జరగనుంది. క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారులు తెలిపారు.జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డా. వీరంచి ప్రకటనలో తెలిపారు.' వనమహొత్సవ స్పోర్ట్స్ డే' సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు తప్పకుండా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చాలని కోరుతున్నామ'ని తెలిపారు.ఆసక్తిగల క్రీడాకారులు మరిన్ని వివరాలకు కోఆర్డినేటర్ శ్రీకృష్ణను సంప్రదిం చవచ్చని సూచించారు. (మొబైల్: 9059465889). జిల్లా వ్యాప్తంగా క్రీడాభిమానులు, యువతలో ఉత్సాహం నెలకొంది. ఈ పోటీల ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను రుజువు చేసుకొని రాష్ట్రస్థాయికి అర్హత సాధించే అవకాశం ఉందని అధికారులు, కోచ్‌లు తెలిపారు.

# డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**నేటి సాక్షి - మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల 10వ తేదీన వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు.శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన %-% తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో 'భవిష్యత్తు కోసం ప్రస్తుతం మనం ఏమి చేయాలి' The future depends upon what we do in the present అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 11.45 వరకు పోటీలు జరుగుతాయని స్పష్టం చేశారు.ఈ పోటీలు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ %-% కళాశాల విద్యా కమీషనర్ శ్రీమతి ఏ.దేవసేన, జాయింట్ డైరెక్టర్ ఆచార్య డీ.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని వివరించారు. కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.'మానవ విలువలను పెంపొందించడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని సత్యసాయి సేవా సమితి స్పష్టంగా పేర్కొంది. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల'ని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు.ఇతర వివరాల కోసం 98493 94561 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో కామర్స్ హెచ్.ఓ.డి ఏ.మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, దశరథం, బోధనేతర సిబ్బంది లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, లింగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల భద్రతపై అవగాహన కల్పించాలి

## సి ఐ డి ఎస్ పి అన్యోన్య.




**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 22 :** నారాయణపేట జిల్లా కు శుక్రవారం హైదరాబాద్ నుండి వచ్చిన సిఐడి ఎస్పీ అన్యోన్య గారిని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్ గారు, డి సి ఆర్ బి ఎస్సై సునీత పూల మొక్క అందించి స్వాగతం పలికారు తదుపరి జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారిని, సిఐడిఎస్పి అన్యోన్య గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో షీ టీం పోలీసులు, భరోసా సెంటర్ బృందం, పోలీస్ కళాబృందం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మహిళలు, విద్యార్థినిల భద్రతపై నారాయణపేట జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సిఐడి ఎస్పి అన్యోన్య గారు మాట్లాడుతూ... మహిళల భద్రత, రక్షణ మరియు వారిపై జరుగుతున్న వేధింపులను అరికట్టడం పై విస్తృతంగా చర్చించి మహిళలపై జరుగుతున్న వేధింపులను పూర్తిగా అరికట్టడమే ప్రతి పోలీసు యొక్క ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. నారాయణపేట జిల్లాలో షీ టీం పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని, కాలేజీ పాఠశాల పబ్లిక్ ప్లేస్లలో మహిళల భద్రతపై నిఘా పెంచాలని సూచించారు. విద్యార్థులకే కాకుండా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని. మహిళలను ఎవరైనా వేధిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు పోలీస్ కళాబృందం గ్రామాల్లో పాఠశాలలో నాటకాలు పాటలు సంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలపై ఏలాంటి వేధింపులు, వేధింపుల ఫోన్ కాల్స్, ఈవ్ టీజింగ్ సోషల్ మీడియాలో వేధింపులు జరిగిన వెంటనే బాధితులు పోలీసులను సంప్రదించాలని లేదా పోలీసులకు సమాచారం తెలిస్తే వెంటనే వారికి దగ్గరికి వెళ్లి తెలుసుకొని కౌన్సెలింగ్ నిర్వహించి వేధించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి ప్రతి టీం సభ్యుడు సమన్వయం, సమయపాలన పారదర్శకతతో పని చేయాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలు పట్ల గౌరవభావన కలిగి ఉండాలని పోలీసులు ప్రజలు కలిసి పనిచేస్తేనే మహిళలపై జరిగే నేరాలు తగ్గుతాయని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో లక్ష్మణ్ నాయక్, సునీత, కృష్ణంరాజు, షి టీమ్ పోలీసులు, భరోసా సెంటర్ బృందం, ఏ హెచ్ టి యు బృందం, తది తరులు పాల్గొన్నారు.

# పనుల జాతర పనులు ప్రారంభం



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 22 :** పేట జిల్లాలోని మరికల్ మండల లోని ప్రభుత్వ కస్తూరిబా గాంధీ,గురుకుల పాఠశాలలో పనుల జాతర పనులను క్రికెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎస్.సూర్య మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కస్తూరిబా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, పేట జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్, మరికల్ యూత్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, బొంత మొగులయ్య,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ మండల ఎంఈఓ గా మీర్జా కలీమ్ ఉల్లా



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 22 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం ఎంఈఓ గా ఉర్దూ మీడియం పాఠశాలలో పనిచేస్తున్న మీర్జా ఖలీమ్ ఉల్ల శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గోటూర్, కిష్టాపూర్, ధన్వాడ, గుణ్మకుల గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర కు షాద్నగర్ నుండి ప్రదీప్ కుమార్ ప్రధానోపాధ్యాయుడు గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. శాలువాలతో ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు.

# కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానం లో సామూహిక వరలక్ష్మి వ్రతం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవస్థానం లో చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వర మహాలక్ష్మి సిద్ధి ధాత్రి అవతారంలో యున్న అమ్మవారి ఆశీస్సులు అందరిపై కురవాలని సాము సామూహిక వరలక్ష్మి వ్రతం చేయడం జరిగింది. ప్రతి ఇంటికి వాయినాల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి సామూహిక వ్రతంలో మాతృమూర్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు తిరుణహరి సత్యనారాయణ,విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, బజరంగ్ దళ్ మండల్ కన్వీనర్ ఎనగందుల రమేష్, విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, రాకేష్, మనిచరణ్, అజయ్, రాజు, సమాల అరుణ్, పాల్గొన్నారు

# డాక్టర్ సనత్ సర్ ఆకస్మిక మరణం పట్ల ఏఐటీయూసీ సంతాపం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సనత్ ఆకస్మిక మరణం జిల్లా ప్రజలకు, వైద్యవర్గాలకు తీరని లోటు అని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సంఘం (ఏఐటీయూసీ) జిల్లా సమితి పేర్కొంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరీ మాట్లాడుతూ..డాక్టర్ సనత్ సర్ సేవలు మరువలేనివని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేశారని గుర్తు చేశారు. పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ సమానంగా శ్రద్ధ చూపిన అధికారి అని కొనియాడారు.డాక్టర్ సనత్ సర్ మృతి జిల్లా ప్రజలకు తీవ్ర విచారకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ప్రార్థించారు. అలాగే, జగిత్యాలలోని అన్ని మండలాల్లో శ్రద్ధాంజలి సభలు నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించాలని నిర్ణయించినట్లు ఏఐటీయూసీ సమితి తరపున స్పష్టం చేస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా ప్రతినిధి (షేక్ నయిముల్లా)** :బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్ట పరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు తెలియపరిచారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించడం జరిగిందన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి, మహిళలకు కల్పిస్తున్న సదు-పాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్ , న్యాయ సేవలు, తాత్కాలిక సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు/మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇక్కడ సిబ్బంది తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసి కావాల్సిన కౌన్సిలింగ్ ఇప్పించి సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తారన్నారు. వీరిలో వైద్య రంగానికి, న్యాయ రంగానికి, పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది మరియు ఇతర సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో కానీ ప్రైవేటు ప్రదేశాల్లో కానీ హింసకు గురైన మహిళలకు బాలికలకు బాసటగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- నీటి సమస్య పై సి యం చంద్రబాబు కు ఎమ్మెల్యే ఏలూరి వినతి
- నీటి సమస్య ను పరిష్కారం చేస్తానన్న సీఎం చంద్రబాబు హామీ
- రూ.25 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం
- డిఎంఎఫ్ నిధులు మంజూరు చేసిన కలెక్టర్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు)ఆగస్టు 22(షేక్ నయిముల్లా)** : కొత్తగొల్లపాలెం ప్రజల ఏళ్లనాటి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. సీఎం చంద్రబాబు హామీతో, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం కొత్తగొల్లపాలెం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి డీఎంఎఫ్ నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రూ. 25 లక్షలు మంజూరు చేసింది. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయితీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిధులతో పెద్దగంజాం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం పైప్‌లైన్ విస్తరణ, ఇంటింటికీ త్రాగునీరు అందేలా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించాయి. డీఎంఎఫ్ నిధులను కలెక్టర్ ఆమోదించడంతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయి-ంతే గ్రామంలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు చేరనుంది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం లభించనుండటంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ "మా ఊరిలో నీటి సమస్య చాలా సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతోంది. నేడు అది శాశ్వతంగా పరిష్కారం అవుతోంది. గత వైసిపి ప్రభుత్వం హయాంలో నీటి సమస్యను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. ఇంటింటికి కుళాయితో నీటి సరఫరా చేసేలా కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే ఏలూరి కి ప్రత్యేక ధన్యవాదాలు" తెలిపారు.

# ప్రతి రోజు వీధులలో ఉన్న వ్యర్థాలను తొలగించాలి



- పారిశుధ్యం మెరుగుదల విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (షేక్ నయిముల్లా)** : ప్రతి రోజు వీధులలో ఉన్న వ్యర్థాలను తొలగించాలి అని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణ పారిశుద్ధ్యం విషయమై విజయలక్ష్మి పురం, చెంగల్రాయుడు తోట, రాజీవ్ గాంధీ కాలనీ ల నందు క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలించారు. తదుపరి వారు మాట్లాడుతూ రోడ్ల మార్జిన్ ల నందు ఎక్కువగా బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ ,చెట్ల కొమ్మలు మరియు ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్యం మెరుగుదల విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలకు వెనుకడేది లేదన్నారు. సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో వార్డుల నందు పర్యటించి పారిశుధ్యం, త్రాగునీరు,వీధి దీపాలు ఇతర పురపాలక సంఘం అందించే సేవలను గురించి ఎక్కడైనా అంతరాయం ఉన్న ఎడల యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మూర్తి రక్షణ నగర్ వద్ద గల త్రాగునీటి చెరువును పరిశీలించారు. ప్రస్తుత నీటిమట్టం 17 అడుగులుగా ఉందని త్రాగునీటి సరఫరాకు రాబోయే రోజుల్లో ఎటువంటి ఇబ్బంది లేదని ఇంజనీరింగ్ సిబ్బంది కమిషనర్ కి తెలియజేశారు. పట్టణ త్రాగునీటి ఫిల్టరేషన్ ప్లాంట్ ను ఆయన తనిఖీ చేశారు. ప్లాంట్ లోని మోటార్ల పనితీరు ఇతర వివరాలను ఇంజనీరింగ్ సిబ్బంది ఆయనకు తెలియజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,ప్లాంటు నందు నీటి పరీక్షలను తప్పక నిర్వహించాలన్నారు,మరియు మోటార్ల పనితీరు పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 9 వ వార్డు చిల్లర గొల్లపాలెం వద్ద ఏర్పడిన త్రాగునీటి పైపులైను లేకేజీని పరిశీలించిన ఆయన వెంటనే సరి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ చెరువు నందు మోటార్ల ద్వారా మురుగునీటి తరలింపును పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా నీటి తరలింపును పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,సి. హెచ్. కరుణా మరియు పురపాలక సంఘ సిబ్బందికి ఉన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై పరిశీలన

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య )** : కోరుట్ల పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జనం కోసం అవసరమైన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ రవీందర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బతుకమ్మవాగు, రామాలయంవాగు, ఎకిన్‌పూర్ వాగు ప్రాంతాలను సందర్శించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు, బారికేడ్ల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి వసతి వంటి పనులను సంబంధిత అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో భద్రతా చర్యలు పకడ్బందీగా ఉండాలని కమిషనర్ రవీందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఈ సురేష్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కొండారెడ్డిపల్లి లోఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు



**నేటి సాక్షి ప్రతినిధి షాద్ నగర్ ఆగస్టు 22:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈరోజు ఘనంగా పోచమ్మ అమ్మవారికి గ్రామ పెద్దల సమక్షంలో బోనాలు జరిపించడం జరిగింది గ్రామంలోని ప్రజలు బోనాలతో అమ్మవారి మొక్కుబడులను తీర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచులు పల్లె స్వాతి బాలేశ్వర్,రాజు,మాజీ డిప్యూటీ సర్పంచులు సూరం శ్రీనివాస్,శివకుమార్,గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి,కుమ్మరి సత్యనారాయణ,శ్యాం కుమార్,తిరుపతి రెడ్డి,సూరం శేఖర్ బుర్రి మల్లేష్ గౌడ్,ఉడిత్యాల వెంకటేష్,కుమ్మరి కరుణాకర్,వంగూరి జంగయ్య,వట్టెల జంగయ్య,మల్లేష్, శంకర్,బండ మల్లేష్ గ్రామ యువకులు శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్,శేఖర్ అమర్నాథ్ రెడ్డి,వరుణ్ గౌడ్ గ్రామ ప్రజలు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కి మొక్కులు చెల్లించి గ్రామం కు గ్రామం యొక్క ప్రజలకు అమ్మవారి ఆశీస్సులతో ఎల్లప్పుడు ఉండాలని సుఖశాంతులతో జీవించాలని కోరడం జరిగింది...

# సాంకేతికత ఎంతో అవసరం

ఎస్సై రవీంద్ర



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (కర్లపాలెం) ఆగష్టు 22 :** సమాజంలో నెలకొన్న అసాంఘిక కార్యకలాపాలను నివారించడానికి సాంకేతికత ఎంతో ఉపయోగ పడుతుందని కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపారు. శుక్రవారం కర్లపాలెం లో డ్రోన్ సహాయంతో నిర్మానుష ప్రదేశాలలో వ్యక్తుల సంచారం ట్రాఫిక్ నియంత్రణ, బహిరంగ మద్యపానం వంటి వాటిపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి నేరాలయినా సరే సాంకేతికత సాయంతో అరికట్టవచ్చుననీ తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను డ్రోన్ సాయంతో ఆయన వీక్షించారు. ఆయన పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోరుట్ల మున్సిపాలిటీలో శుభ్రతా



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవిందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ ప్రజా ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. పలువార్డులలో మురికికాల్వలను శుభ్రం చేసి, పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పొడి పిచికారీ చేసి పరిశుభ్రతను మెరుగుపరిచారు. బస్టాండ్ సమీపంలోని పబ్లిక్ టాయిలెట్‌ను కమిషనర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. అదనంగా, రహదారులపై ఏర్పడిన గుంతలను సిమెంట్ కంకరతో పూడ్చి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతావాది మెగాస్టార్ చిరంజీవి

## ఘనంగా ఆకుల వెంకటనారాయణ ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా(కర్లపాలెం) :** మానవతావాది మెగాస్టార్ చిరంజీవి అని చిరంజీవి వీరాభిమాని ఆకుల వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా చిరంజీవి వీరాభిమాని అయిన ఆకుల వెంకటనారాయణ ఆధ్వర్యం లో కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కేక్ కట్ చేసి ఒకరు ఒకరు తినిపించుకుంటూ మెగా స్టార్ చిరంజీవి కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ చిరంజీవి అంటే తెలియని వారు ఉండరు ఎందుకంటే ఈయన సినీ పరిశ్రమలోనే కాకుండా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న మహోన్నమైన వ్యక్తి కష్ట కాలంలో ఆదుకునే మనసు అతని నైజం. కష్టాల్లో ఉన్నవారికి సాయం చేయాలని సంకల్పం దృణత్వం కలిగిన వ్యక్తి. ఎందుకంటే ఆయన చేసిన సేవ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది అదే బ్లడ్ బ్యాంక్.అనారోగ్యంతో ,రోడ్డు ప్రమాదంతో జరిగిన కొంతమందికి బ్లడ్ అవసరమయ్యే క్రమంలో ఈ బ్లడ్ బ్యాంకు తో ఆయన అందించి ఎన్నో కుటుంబాలకి అండగా నిలిచే విధంగా ఒక స్థాపించడం చాలా అన్నిటికన్నా ఆయన మనసు ఎంత ఒదిగి ఉండే లక్షణం ఎవరు ఎదురుపడిన చిన్న చిరునవ్వుతో చేతులెత్తి నమస్కరించే సంస్కారం కల వ్యక్తి చిరంజీవి అని ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గురించి ఎన్నో సేవలు చేసి ప్రజల హృదయాలు గెలుచుకున్న వ్యక్తిని ఆయన కొని అడిగారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, తాజు, శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి నాగరాజు కొండయ్య, గోపి ,అజయ్, వాసు వీరాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తా

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ హామీ




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘం నూతన కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం కార్యక్రమం శుక్రవారం ఎస్.ఎస్.కె. భవనంలో జరిగింది. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా దొండి నందులాల్, ప్రధాన కార్యదర్శిగా శికారి గోపికృష్ణ, కోశాధికారిగా జమన్ జ్యోతి రాజేంద్రప్రసాద్ ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ హాజరై కొత్తగా ఎన్నికైన సభ్యులకు శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘం అభివృద్ధికి సహకరిస్తా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ %-% "సంఘ అభివృద్ధి కోసం, క్షత్రియ సమాజ్ ఉన్నతికి నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, న్యాయవాది బోయిని సత్యం, మహేష్, నాగరాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయానికి కొత్త ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. ఇందులో జిల్లా ధనుంజయ్ ని ఆలయ కమిటీ చైర్మన్‌గా, అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్ లు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. అనంతరం నూతన కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ..'తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన సంఘ అధ్యక్షులు, నాయకులు, కుల పెద్దలు, సభ్యులు, భక్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆలయంలో జరిగే అన్ని పండుగలు, ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించడమే కాకుండా, అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడతామ'ని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్, అంగరి రామకృష్ణ, చెన్న శ్రీనివాస్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్, గాజుల మధు లతోపాటు పద్మశాలి యువత అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్, కస్తూరి కళాధర్, కటుకం శివకుమార్, బైరి ఆనంద్, బాసని రాజు, దైవశెట్టిలు అల్లే లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పంపల్లిలో ఉపాధి కూలికి ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 22 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు కూలి పని చేసిన కూలికి అధికారుల ఆధ్వర్యంలో శాలువాతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పంపల్లి గ్రామంలో పశువుల కొట్టం ఏర్పాటుకై శంకుస్థాపన చేశారు. జడ్పీ సీఓ శైలజ కుమార్, జిపి స్పెషల్ ఆఫీసర్ వినోద్ నాయక్, ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై వెంకట్రామారెడ్డి,పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అసిస్టెంట్ ఆశి రెడ్డి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# అభంగాపూర్ ప్రైమరీ స్కూల్లో నూతన బిల్డింగ్ నిర్మించాలి

- ప్రగతిశీల యువజన సంఘం అభంగపురం గ్రామ కమిటీ



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 22 :** నారాయణపేట మండలం అభంగాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పాత బిల్డింగ్ తొలగించి నూతన బిల్డింగ్ విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా పాఠశాలలో ఉపాధ్యాయుల నిమించాలని ప్రగతిశీల యువజన సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారిని కలసి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సహాయాకార్యదర్శి ..రాము శ్రీకాంత్ లు మాట్లాడుతూ గ్రామంలో పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తుందని అక్కడ పూర్తిగా పాఠశాల పాత భవనం కూలిపోయిందని దాన్ని దానివల్ల అక్కడ పాములు విషపురుగులు వచ్చే ప్రమాదం ఉందని దాంతో విద్యార్థులు భయపడి చాలామంది అక్కడ చదివే విద్యార్థులు టీసీలు తీసుకొని ప్రవేటు పాఠశాలలకు వెళుతున్నారని అన్నారు. అలాగే దాదాపుగా 120 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో కేవలం ఇద్దరే టీచర్లు ఉన్నారని. కనీసం ఏడు మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని దాంతో విద్యార్థులకు చదువు దూరమయ్యే పరిస్థితి ఉందనే అన్నారు. వెంటనే విద్యార్థులకు అనుకూలంగా ఉపాధ్యాయుల నియమించాలని. పాత భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారికి విజ్ఞప్తి చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా విద్యాధికారి డీఈఓ గారికి పంపిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు .రాజు, ఇమ్రాన్, మైనుద్దీన్, రమేష్, ఏ రాజు, ఎం దత్తు, చెన్నప్ప, బి సాయిలు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల జాతర



**నేటి సాక్షి,వేమనపల్లి :** పంట అభివృద్ధి భూ సంరక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుందని మాజీ జెడ్పిటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలసి నీల్వాయి గ్రామం కొత్తగూడెంలో రూ. 12లక్షల నిధులతో అంగన్వాడి కేంద్రం,రూ. 1లక్ష పశువుల పాక,వేమనపల్లిలో రూ. 3లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ భూమి పూజ,మంగేనపల్లి ప్రాథమిక పాఠశాలలో రూ. 7లక్షలు,సూరారం పాఠశాలలో రూ. 8లక్షలతో కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లఆకుల లింగా గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,వైస్ ఎంపీపీలు గణపతి,ఒడిల రాజన్న,మాజీ కో అప్టెడ్ సభ్యులు జహీద్ అలీ,మాజీ ఎంపీటీసీ అదే శంకర్,మాజీ సర్పంచులు గాలి మధు,తోకల రాంచందర్,కుబిడే కిష్టయ్య,కొమురం రమేష్,భగవంతు, మోర్ల రమేష్,ఇగురం జగన్,మధుకర్ గౌడ్,ఆవులమారి పున్నం నాయకులు తుమ్మిడే లచ్చయ్య, చెన్నూరి పురుషోత్తం,కుమ్మరి శ్రీను, కయిత తిరుపతి, వినోద్ రెడ్డి, కుడుకల శ్రీనివాస్,మంత్రి రమేష్,కొంపూరి రమేష్,కామెర గణేష్,దందేరా మహేష్,కుబిడే నాణేష్,నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలి

## కస్తూరి ప్రభాకర్, డా.జాడి రాజు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రతి విద్యార్థి ప్రశ్నించడం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవచ్చుని, ప్రశ్న ఎక్కడైతే ఉంటుందో, సమాధానం కూడా అక్కడే ఉంటుందని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిచయం, శాస్త్రీయ దృక్పథం అనే అంశం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మంత్రగాళ్ళు, తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వాటిని నమ్మవద్దని అన్నారు. అనంతరం సామాజికవేత్త, డాక్టర్. రాజు మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని, రోజువారి ఆహారంలో ఆకుకూరలు, గుడ్డు, పప్పు లాంటివి తినడం ద్వారా, శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్ విటమిన్స్ అందుతాయని ఆపిల్ కన్నా అరటి మేలు చేస్తుందని, లడ్డు కన్నా గుడ్డు మరి ఎంతో మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య, స్వామి, జానయ్య లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో పనుల జాతర ప్రారంభం



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 22:** గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రారంభించిన పనుల జాతర - 2025 కార్యక్రమం కూసుమంచి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా ప్రారంభమైంది.. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు కమ్యూనిటీ సోక్ పిట్లు, సి సి రోడ్లు, పండ్ల తోటల పెంపకం, పశువుల షెడ్ల పనులను "పనుల జాతర-2025 " లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా "ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా" క్రింద పూర్తయిన పశువుల పాకలు, కోళ్ల షెడ్లు, నాడెప్ కంపోస్ట్ పిట్లు, అజోలా, కొత్త బావుల త్రవ్వకం పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి పనులు పూర్తయిన లబ్ధిదారులకు సంబందించిన చెక్కులు పంపిణీ చేయటం జరిగింది. ఆయా గ్రామ సభలలో ఎక్కువ రోజులు ఉపాధి హామీ పనులు చేసిన వికలాంగులు, వయస్సు పైబడిన కూలీకి , ఉత్తమ మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా సిఆర్డి జాయింట్ కమీషనర్ కృష్ణ భగత్ వీడు గ్రామంలో పనులు పూర్తయిన క్యాటిల్ షెడ్, కోళ్ల పెంపకం షెడ్ లను ప్రారంభించి, మంగళితండా గ్రామ పంచాయతీ నందు కొత్తగా క్యాటిల్ షెడ్ ను శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం క్లస్టర్ ఎపిడి శ్రీదేవి,ఎంపీడీవో రామచంద్రరావు, ఎపిఓ అప్పారావు, ఇసి కరుణ, టిఎ రవికాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతిరావు, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, వెంకన్న, భగత్ వీడు మాజీ సర్పంచ్ రవి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతిమాటను నెరవేరుస్తున్నాం

- దాదాపు 500 మందికి వైటిపిఎస్ లో ఉద్యోగాలు అందజేశాం : ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో శుక్రవారం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలోనీ భూ నిర్వాసితులు మరియు ఆర్ఓఎఫ్ఆర్ బాధితులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శంకర్ నాయక్ ల చేతుల మీదుగా 325 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గత పాలకులు ఇచ్చిన మాటను నెరవేర్చకుండా, పవర్ స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వందల మంది కుటుంబాలను నిర్లక్ష్యం చేసినప్పటికీ, మన ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మేము ఇచ్చిన మాటను నెరవేరుస్తూ, బాధిత కుటుంబాలకు అందరికీ ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి, వారి అందరి కుటుంబాల్లో వెలుగులు నింపినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సహకరించిన మంత్రులకు మా ప్రజా ప్రభుత్వానికి, మా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరి తరుపున ప్రత్యేక హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తునామన్నారు. అలాగే గత కొన్ని నెలలుగా ఎన్నోసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక శ్రద్ధతో ఈ ఉద్యోగాలు రావడానికి కృషి చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటివరకు మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దాదాపు 500 మందికి ఉద్యోగాలు కల్పించినందుకు మిర్యాలగూడ శాసన సభ్యుడిగా ఎంతో గర్వపడుతున్నానని భావోద్వేగానికి గురయ్యారు. దామరచర్ల మండలంలో అనేక మారుమూల గ్రామాలు ఉన్నాయని, చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నపటికీ అభివృద్ధిలో మాత్రం వెనకబడి ఉన్నాయన్నారు. కావున సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా గ్రామాలలో మంచినీటి సదుపాయం, స్కూల్స్, హాస్పిటల్స్, రోడ్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జెన్కో ఉన్నత అధికారులు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మరియు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాడిఫైడ్ సైలెన్సర్స్ రోడ్ రోలర్ తో ధ్వంసం



- సైలెన్సర్ లు మార్చి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- ఏ ఎస్ పి చిత్తరంజన్

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 :** కొమురం భీమా ఆసిఫాబాద్ జిల్లా లో ప్రజలను ఇబ్బంది కలిగే చర్యలపై అధిక శబ్దం చేసే వాహనాలను పట్టుకొని గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే, సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 50 వాహనాల సైలెన్సర్స్ లను ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల టోల్ ప్లాజా వద్ద, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మే-రకు, ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ తో తొక్కించి, ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పి చిత్తరంజన్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆసిఫాబాద్ డివిజన్ వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్సును కూడా రద్దు అవుతాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తూనే ఉంటుందని, తెలిపారు. ఇలాంటి చర్యలు వలన శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను కనబడితే సమీప పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అధిక శబ్దాలు గల డీజే లకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత ధ్వని కాలుష్యం ఏర్పరిచే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, జైనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజయ్, కెరమెరి ఎస్.ఐ మధుకర్, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, ఆసిఫాబాద్ ఎస్.ఐ ఉదయ్ కిరణ్.పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిరవధిక నిరాహార దీక్ష విరమణ

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 :** సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గత 5 రోజులుగా చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష విరమించారు.

బిజెపి శాసనసభక్ష నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కే. వెంకటరమణారెడ్డి, రాకేష్ రెడ్డి, పాయల శంకర్లు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబుకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ప్రజల కోసం ఎమ్మెల్యే బ్రతకాల్సి ఉందని, మునుముందు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడల్వంచుతామని , జీవో 49 సాధించుకుంటామని, అలాగే పోడు రైతులు ,3 లక్షల 75 వేలమంది రైతులకు న్యాయం జరిగే విధంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అసెంబ్లీలో, బయట కూడా ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ఎమ్మెల్యేను దీక్ష విరమించాలని కోరారు. అలాగే నాయకులు కార్యకర్తలు




సైతం ఎమ్మెల్యే దీక్ష విరమణకు ఒప్పుకోవడంతో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు దీక్ష విరమించారు.

# దామరచర్ల మండలంలో "పనుల జాతర" ప్రారంభం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రారంభించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని అన్ని గ్రామాలలో పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దామరచర్ల గ్రామపంచాయతీలో క్లస్టర్ ఎపిడి పాల్గొన్నారు. పనుల జాతర కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామసభలో కార్యక్రమాలను ఎంపిడిఓ గ్రామ-స్తులకు పనులజాతర గురించి వివరించారు. ఈ సందర్భంగా పశువుల షెడ్ లకు మరియు డ్రైనేజీ ఎండ్ పాయింట్ ల వద్ద ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ముంజంపల్లి రిజర్వేషన్ బీసీలకు కేటాయించాలి

**మంత్రికి వినతిపత్రం అందజేసిన శ్రీనివాస్**



**నేటి సాక్షి, ఎండపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాలలో ఆశావాహుల హడావిడి జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు తమదైన శైలిలో నాయకులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఓ బీసీ సంఘం నాయకుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ గ్రామానికి బీసీ రిజర్వేషన్ కేటాయించాలని మంత్రికి వినతి పత్రం సమర్పించాడు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాస్ బీసీ సంఘం నాయకడు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ పదవికి రిజర్వేషన్ బీసీ లకు కేటాయించాలని కోరుతూ శుక్రవారం వినతిపత్రం అందించినట్లు ప్రెస్ నోట్ ద్వారా వివరించారు. ముంజంపల్లి గ్రామానికి 1986 నుండి 2024 వరకు బీసీ రిజర్వేషన్ లేదని, గ్రామంలో మొత్తం జనాభా 1166 ఇందులో బీసీలు 770, ఎస్సీ జనాభా 229, ఇతరులు 167 కాగా ఆధిక జనాభా బీసీల సంఖ్య ఉన్నందున జనాభా ప్రతిపాదికన రానున్న స్థానిక ఎన్నికల్లో తమ గ్రామానికి తప్పక బీసీ రిజర్వేషన్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకు చేస్తున్న కృషి అభినందనీయం అని ఆయన అన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బీజేపీ-హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం



**నేటి సాక్షి,వేమనపల్లి :** బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం నీల్వాయి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బీజేపీ-హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేస్తున్న సేవలు,కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి వివరిస్తూ,గ్రామ సౌభాగ్యం బీజేపీతోనే సాధ్యపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.